Entered

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

సెప్టెంబర్ 11, 2005

కత్రినా .... నీ పేరు విలయమా !

అగ్రరాజ్యానికి దొరికిన
పెద్ద లూటీదారు ... వారెవ్వా!

హ్యాపీ బర్త్‌డే

11.9.2005 నుంచి
17.9.2005 వరకు

ఆర్. తేజశ్రీ
4సం॥, 11.9.2001
అంజనీదేవి-శ్రీనివాసరావు
ఉప్పలపాడు-ప్రకాశం

మహిమశ్రీ
1సం॥, 12.9.2004
కవిత-మోజెస్
వెంకటాపురం-ఖమ్మం

సురేఖ
6సం॥, 12.9.1999
గోపికుమారి-శ్రీనివాసరావు
కోడూరు-కృష్ణా

ఎన్.నీరజ్‌గౌడ్
3సం॥, 12.9.2002
రజిత-మురళి
మందమర్రి-ఆదిలాబాద్

టి.లావణ్య
3సం॥,13.9.2002
అనిత-రాజు
బాబానగర్-రంగారెడ్డి

టి.రిషి
1సం॥, 13.9.2004
అనిత-రాజు
బాబానగర్-రంగారెడ్డి

నిఖిత
1సం॥,13.9.2004
శకుంతల-భిక్షమయ్య
గట్టుప్పల్-నల్లగొండ

ఎ.దివ్య
సెప్టెంబర్-14
లక్ష్మీకుమారి-శ్రీనివాసరావు
కురుపాం-విజయనగరం

వి.మౌనిక
సెప్టెంబర్-14
సువార్త-జోసఫ్
నకరికల్లు-గుంటూరు

జాకియోద్దీన్
2సం॥,14.9.2003
అఫ్రానిషాత్-వహిదోద్దీన్
సిద్దిపేట-మెదక్

సంయోగిత
7సం॥, 15.9.1998
సునీత-రవికుమార్
వైరా-ఖమ్మం

శివనంద్
5సం॥,16.9.2000
స్వర్ణలత-దయానంద్
మల్కాజ్‌గిరి-హైదరాబాద్

బి.భావన
3సం॥, 16.9.2002
పద్మ-కృష్ణ
అశ్వరావుపేట-ఖమ్మం

బి. చంద్రలేఖ
6సం॥, 16.9.1999
తులసి-శరత్‌బాబు
భద్రాచలం-ఖమ్మం

ఐ. స్రవంతి
7సం॥,17.9.1998
కవిత-రాజా
నెల్లూరు

ఎస్.ప్రేమ్‌నాయుడు
1సం॥, 17.9.2004
జ్యోతి-రవికిరణ్
కృష్ణలంక-విజయవాడ

వి. శ్రీనివాస వరప్రసాద్
1సం॥, 17.9.2004
మాధవి-మల్లికార్జున్
అంబటావిగూడెం

ఎం.శిల్ప
రేణుక-శివశంకర్
మహబూబ్‌నగర్

కరిష్మా
సుబానిబి-ఎస్.ఎం.వలి
పొనుగుపాడు-గుంటూరు

ఈ వారం అతిథి



మన అతిథి గురించి...

పేరు	:	డాక్టర్ కె.రాజగోపాల్
పుట్టిన ఊరు	:	అనంతపురం
తేదీ	:	1953 ఫిబ్రవరి 2
విద్య	:	మెకానికల్ ఇంజనీరింగ్‌లో మద్రాస్ ఐఐటి నుండి పిహెచ్‌డి
వృత్తి	:	జెఎన్‌టియు వైస్-ఛాన్సలర్
నచ్చినవ్యక్తి	:	మద్రాస్ ఐఐటి ప్రొఫెసర్ వి.గణేష్
నచ్చని అంశం	:	చేతకాదని చెప్పడం
హాబీ	:	కుటుంబంతో గడపడం, అధ్యయనం

అసూయ అభివృద్ధికి వినాశనం

"అపకారికి ఉపకారం
నెపమెన్నక చేయువాడు నేర్పరి సుమతీ"!

ప్రతి ఒక్కరికీ శక్తీ,సామర్థ్యమూ ఉంటుంది. ఆ శక్తి యుక్తులను గుర్తిస్తే మంచి ఫలితాలను సాధించవచ్చు. జనంలో కొంతమంది విజయాలు, అద్భుతాలు సాధిస్తుంటారు. వారి శక్తినంతటినీ, సామర్థ్యాన్ని ఉపయోగించగలిగితే అభివృద్ధి అనేది అసాధ్యం కాదు. ఏ పనైనా చేసేటప్పుడు నిజాయితీగా చేస్తే అన్ని వైపుల నుంచి సహాయసహకారాలు లభిస్తాయి. ఈర్ష్య, అసూయ, ద్వేషం ఉండకూడదు. తను గానీ, తన కుటుంబ సభ్యులు గానీ ఏవైనా విజయాలు సాధిస్తే సంతోషపడినట్లే ఇతరులు కూడా అటువంటి విజయాలు సాధించినపుడు వారి సంతోషంలో పాలుపంచుకోవాలి. అంతేకానీ అసూయపడకూడదు. అసూయపోతే మానవ సంబంధాలు, కుటుంబంలా బలపడతాయి. ఒకరికొకరు సహకరించే గుణం అలవర్చుకోవాలి. ఎదుటివారిని ప్రేమించగలగాలి. వారికష్ట సుఖాల్లో పాలుపంచుకోవాలి. ఆ విధంగా మన ఆలోచనా విధానం మారాలి. ఇంకోవిషయం ఈ సందర్భంగా చెప్పాలి. తల్లిదండ్రులు తమ ఇష్టాన్ని పిల్లలపై రుద్దడం మంచిదికాదు. ఉన్నత విద్యకు వచ్చేసరికి పిల్లలను వారి స్వేచ్ఛకు వదలాలి. వారు ఎంచుకున్న కోర్సులను చదువుకొనే అవకాశం కల్పించాలి. అంతేగానీ ఇంజనీర్ చేయాలనే తమ అభిమతాన్ని తల్లిదండ్రులు పిల్లలపై రుద్ద కూడదు. ఇతర కోర్సులకూ మంచి భవిష్యత్తు వుంది. శ్రద్ధతో ఆర్ట్స్ గ్రూపు చదివిన విద్యార్థులు సివిల్ సర్వీసులో మంచి ర్యాంకులు సంపాదించినవారు ఉన్నారు. కోర్సులను ఎంచుకొని చదివే అవకాశం పిల్లలకు కల్పిస్తే వారు మంచి స్థానాన్ని సంపాదిస్తారు.

ఈ సంచికలో...

టపా ... 2
టర్నింగ్‌పాయింట్ 4
సలహాలు ... 5
ఇంటి సంగతులు ... 6
నేర్చుకుందాం..రా! ... 7
క్యాంపస్ చాట్ ... 10
సినిమా కబుర్లు ... 11
బాలనేస్తాలు ... 12
అట్టమీది కథ ... 14
తెంగ్లీషు ... 20
ఓ ఊరి కథ ... 21

సీరియల్ 10
మాధవి

ఇంకా...



మనసా తెలుసా 3
ప్రేమపై
శోధన... పరిశోధన

రియల్ హీరో
కథ 18 ...

ఆరోగ్యం ... 17
పప్పెట్ ఇంటర్వ్యూ ... 19
అవీ... ఇవీ 22
విజ్ఞానవీచిక ... 23
కొత్త పుస్తకాలు ... 24

టపా

నిండుగా– నాగార్జున సాగరం



"అట్టమీది కథ" శీర్షిక "నిండుగా...నాగార్జున సాగరం" మాకెంతగానో నచ్చింది. ఈ ప్రాజెక్టు కట్టడం భారతీయ ఇంజనీర్ల ప్రతిభకు తార్కాణమని వివరించిన తీరెంతో బాగుంది. ఇంతటి గొప్ప చరిత్ర గల నాగార్జున సాగర్ త్వరలో స్వర్ణోత్సవాలు జరుపుకోబోతోందని తెలిసి సంతోషపడ్డాం. ప్రాజెక్టు నిర్మాణార్థం ప్రాణాలర్పించిన కార్మికులకు నేటికీ న్యాయమందకపోవడం చాలా బాధకలిగించింది.

వి.రాధిక, అవనిగడ్డ

స్ఫూర్తినిచ్చింది...

"గుండెల నిండుగా..." కథ చాలా బాగుంది. పూర్తిగా ధనమయమైన ఈ ప్రపంచంలో ఆస్తి కోసం ఆశపడని వారూ ఉంటారని చెప్పడం స్ఫూర్తినిచ్చింది. ఇలాంటి కథలు మరెన్నో ప్రచురించాలనీ, సమాజంలోని ప్రతిఒక్కరినీ మేల్కొల్పాలనీ కోరుకుంటున్నాం.

బండ సురేష్, కాకినాడ

తెలుసుకున్నాం....

అంతకు ముందు వారం వచ్చిన "అట్టమీది కథ" "సిక్కుల దేశాధినేత మన్మోహన్ సింగ్" చాలా బాగుంది. ఈ కథనం ద్వారా ప్రధాని గురించి ఎన్నో విషయాలు తెలుసుకున్నాం. ప్రతివారమూ "స్నేహ" అందంగా ముస్తాబై విజ్ఞాన, వినోద నేస్తంగా మమ్మల్ని అలరిస్తోంది. ప్రచురిస్తున్న న్యాయసలహాలు ఉపయుక్తంగా ఉంటున్నాయి.

బి. చంద్రశేఖర్, వరంగల్,
సొల్లేటి సైదాచారి, బాలెం

కరుణా సముద్రుడైన వేళ

"కత్తి దూసిన వాడు కరుణాసముద్రుడైన వేళ" లో యుద్ధం కోసమెచ్చిన అశోకుడు జ్ఞానార్థితుడై, బౌద్ధమతం స్వీకరించాడు. ఆసియాలో బౌద్ధమతం వ్యాపింపచేయడం తప్పనిసరైంది. "అట్టమీది కథ" శీర్షికలో నాగార్జున సాగర్ చోటుచేసుకోవడం చాలా ఆనందాన్నిచ్చింది. "ఆరోగ్యం" శీర్షికలోని "జలకాలాట" మాకు బాగా నచ్చింది.

వాస్తు రామచంద్ర,
రాంజీనగర్, నెల్లూరు–2

ఆసక్తికరం

"మాధవి"

సీరియల్ ఎంతో ఆసక్తికరంగా ఉంటోంది. మేం ప్రతివారమూ ఈ సీరియల్ కోసమే ఎదురుచూస్తున్నాం. మాధవి పడిన బాధలన్నీ కళ్లకు కట్టినట్లుగా వివరించారు.

సి. హెచ్. కమలాకర్,
చిత్తూరు.

అభినందనలు

వారం వారం మా ఇంటికో అతిథిని పంపిస్తున్న ఆదివారం "స్నేహ"కు అభినందనలు. వారితో కాసేపు మాట్లాడడం ఎంతో హాయినీ, స్ఫూర్తినీ ఇస్తోంది.

పెండోటవెంకటేశ్వర్లు,
బద్దిపడగ

"స్నేహ"

"మనసా తెలుసా"

సంచికలోని ఈ శీర్షిక ద్వారా యుక్తవయసు పిల్లల అలవాట్లలో వచ్చే మార్పులను చక్కగా తెలుసుకుంటున్నాం. "ఇంతిసంగతులు"లో ఇల్లాలా తీర్చి దిద్దుకోవాలో బాగా వివరిస్తున్నారు. కాలేజీ విద్యార్థుల మనోభావాలను "క్యాంపస్ ఛాట్" శీర్షిక ద్వారా అందజేయడం బాగుంది. "ఆరోగ్యం" శీర్షిక చాలా ఉపయోగకరంగా ఉంది.

ఎం. లలిత, శ్రీకాకుళం

ఎంతందంగా ఉన్నాయో!

నేర్చుకుందాం...రా!

అగస్త్యరాజు లక్ష్మీ సూర్యకళ
ఫోన్ : 55889954

కళాత్మక హృదయం ఉండాలే కానీ వివిధ రకాలైన వాల్‌ప్లేట్లనూ, షోకేస్ పీస్‌లనూ మనమే తయారుచేసుకోవచ్చు. పక్కనున్న లవ్‌సింబల్, యారో చూడండి ఎంత అందంగా ఉన్నాయో! ఇవే కాకుండా మీకు నచ్చిన ఏ ఆకారాన్నైనా అవుట్ లైన్‌గా గీసుకోవచ్చు. వాటి మీద రకరకాల గింజలను అంటే సపోటా, గుమ్మడి, బీర మొదలైనవాటిని, తలుకులను అంటించుకోవచ్చు. అంతేకాకుండా మనం సముద్రతీరానికో, నదీతీరానికో వెళ్లినపుడు ఆల్చిప్పలను సేకరించుకోవాలి. వాటిని వెల్‌వెట్ షీట్ మీద వివిధ



ఆకారాలలో అంటించుకోవాలి. వాటికి కార్డ్‌బోర్డ్ లేదా గ్లాస్ ఫ్రేములను చేయించి గోడకు వేలాడదీయాలి. ఇవి చాలా ఆకర్షణీయంగా కనిపిస్తాయి. వీటిని చూసిన ప్రతివారూ ఇంకోసారి చూడకుండా ఉండలేరు మరి! సందేహంగా ఉందా? ప్రయత్నించి చూడండి మీకే తెలుస్తుంది. పైన చెప్పుకున్నవే కాక కంది, మినప, పెసర పప్పులనూ అంతికించొచ్చు. ✤



"వీటా"లో రోజూ ఒక గంట ఇంగ్లీష్ మాట్లాడటం నేర్చుకొన్నాను.

ఇప్పుడు, క్రికెట్ కమెంటేటర్‌లాగ ఇంగ్లీష్ మాట్లాడుతున్నానని అందరూ అంటున్నారు.

గత 25 సంవత్సరాలలో 16 లక్షలమంది వీటాలో ఇంగ్లీష్ నేర్చుకొని వారి జీవితాన్ని మెరుగు పరుచుకున్నారు. మీ జీవితం కూడా మెరుగుపడాలంటే ఈరోజే వీటాను సంప్రదించండి.

HYDERABAD:	
S. R. NAGAR...............	☎ 23714330
DILSUKHNAGAR........	☎ 24044352
VANASTHALIPURAM....	☎ 24122464
MEHDIPATNAM...........	☎ 55755888
A.S. RAO NAGAR........	☎ 55497992
NARAYANAGUDA........	☎ 55155441
RAJAMUNDRY............	☎ 2422003
KAKINADA..................	☎ 2386638
MIRYALGUDA...............	☎ 230130
NIZAMABAD..............	☎ 220029
VISAKHAPATNAM........	☎ 2738892
VIJAYAWADA...............	☎ 5530053
GUNTUR	☎ 2238541
NELLORE	☎ 2327702
THIRUPATI	☎ 2252878
CUDDAPAH	☎ 224445
ANANTAPUR	☎ 241029
PRODDATUR	☎ 250550

డైరెక్టు కోచింగు క్లాసులలో చేరలేనివారు మా హోమ్ స్టడీ కోర్స్ మూలంగా ఇంట్లో ఉంటూనే తీరిక సమయంలో ఈజీగా ఇంగ్లీషు నేర్చుకోవచ్చు. మొత్తం కోర్సు ఫీజు రూ. 575/- మాత్రమే. (044) 24347034, 24341216 నెంబరుకి ఫోన్ చేస్తే చాలు. కోర్సు పాఠాలు VPP ద్వారా మీ ఇంటిని వెతుక్కుంటూ వచ్చేస్తాయి.

veta

H.O.: 9, Madley Road, T. Nagar, Chennai - 600 017.

వివేకానందా ఇన్‌స్టిట్యూట్ ఇప్పుడు వీటా

టర్నింగ్ పాయింట్

వకుళాభరణం రామకృష్ణ

తనకు ఎదురంటూ లేదని, జగజ్జేతనని విర్రవీగిన హిట్లర్ తన సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకొని చచ్చిపోయాడు. ప్రపంచ విలన్ ఫాసిజానికి మారు పేరైన హిట్లర్‌ను సాగనంపిన యుద్ధం ఏమిటది ?

హిట్లర్‌ను సాగనంపిన యుద్ధం

అపారమైన సైనిక శక్తితో, దురహంకారపూరిత జాతి స్వచ్ఛత, జాతి విద్వేష సిద్ధాంతాలతో, ప్రపంచాన్నంతటినీ తన ఏలుబడిలోకి తెచ్చుకోవాలని ప్రయత్నించి, రెండవ ప్రపంచ యుద్ధానికి కారణ భూతుడైన హిట్లర్ పతనం ఏ మలుపులో ప్రారంభమైందో తెలుసుకుందాం. మొదటి ప్రపంచయుద్ధం ముగిసిన ఇరవై యేళ్ళ వ్యవధిలోనే రెండవ ప్రపంచ యుద్ధం (1939) ఆరంభమవడం ప్రపంచాన్ని ఒక కుదుపు కుదిపింది. హిట్లర్ నాయకత్వంలో జర్మనీలు నాజిజం, ముస్సోలినీ నేతృత్వంలో ఇటలీలో ఫాసిజం తలెత్తాయి. పరమ కిరాతక, భయంకర నియంతృత్వ సిద్ధాంతాలతో, వీరిద్దరూ ప్రపంచాధిపత్యం కోసం ఉవ్విళ్ళూరారు. జర్మనీలో హిట్లర్ యూదు జాతీయులను ద్వేషించి, ఒక కోటి ముప్ఫైలక్షల మందిని గ్యాస్ చేంబర్స్‌లో, కాన్సన్‌ట్రేషన్ క్యాంపుల్లో పొట్ట బెట్టుకున్నాడు. ఈ మానవ మారణ హోమానికి తోడుగా, బలమైన ప్రతిపక్షంగా వున్న కమ్యూనిస్టుల్ని విందులు మోని నిరంకుశంగా హతమార్చి, నిశ్శేషం చేశాడు. దేశంలో యువకులను చేరదీసి, ప్రపంచంలో జర్మన్ జాతి (ఆర్యజ్యాతి) అత్యుత్తమమైనదనీ, మనుగడసాగించి, ప్రపంచాన్ని శాసించే హక్కు వారికొక్కరికే వున్నదనీ నమ్మ బలికాడు. సైనిక యంత్రాన్ని (), అత్యంత శక్తివంతంగా నిర్మించి, మిలియన్ల సైన్యాన్ని ఏర్పర్చి యుద్ధానికి కాలు దువ్వాడు. పశ్చిమ రాజ్యాలు- ఇంగ్లండ్, ఫ్రాన్స్ మొదలగునవి- చూసీ చూడనట్లు ప్రవర్తించి, లొంగుబాటు తనాన్ని ప్రదర్శించాయి. అప్పట్లో రష్యా సోషలిస్టు దేశం దాని అధినేత జోసెఫ్‌స్టాలిన్ పశ్చిమ దేశాలను స్టాలిన్ జర్మనీ కార్యకలాపాలు, యుద్ధ కాంక్షల గురించి హెచ్చరించినా ప్రయోజనం లేకపోయింది. పశ్చిమ రాజ్యాలపై హిట్లర్‌ను ఈసడింపుతో కూడిన తృణీకఋ భావముంది. వారిని క్రిమికీటకాలకంటే హీనంగా పరిగణించడమే కాకుండా, బహిరంగంగా ప్రకటించాడు కూడా హిట్లర్‌కు రష్యాపై ద్వేషం. క్యూనిజమంటే సింహస్వప్నం. విపరీతమైన భయం. తన ప్రథమ శత్రువు రష్యాగా భావించాడు. అయినా పైకి ప్రకటించలేదు. స్టాలిన్‌కు తెలుసు, హిట్లర్ రష్యాపై దండెత్తి తీరుతాడని, అందుకని వ్యూహాత్మకంగా, వ్యవధి పొందడం కోసం, ఆలోగా, దేశాన్ని యుద్ధనెదుర్కోవడానికి సిద్ధం చేయడం కోసం హిట్లర్‌తో మైత్రి సంధి చేసుకున్నాడు.

హిట్లర్ 1939లో పోలెండ్‌ను ఆక్రమించాడు. పశ్చిమరాజ్యాలు మేల్కొన్నాయి. రెండవ ప్రపంచ యుద్ధం ఆరంభం, ఫ్రాన్స్ ఒక్క తుపాకీ గుండు గూడా పేల్చకుండానే లొంగి పోయింది. ఇక, తర్వాత సోవియట్ రష్యా సరిహద్దుల్లో హిట్లర్ సైన్యాన్ని మోహరించాడు. రష్యా నుండి ఎలాంటి సమాధానాన్ని ఆశించకుండానే, జూన్ 21, 1941 సంవత్సరం యుద్ధం ఆరంభమైంది. నాలుగు నెలల్లో రష్యాను ఓడిస్తానని, ఆ తర్వాత రష్యాలోని అపారమైన పెట్రోలియం,



రవాణా వనరులు స్వాధీనం చేసుకొంటానని హిట్లర్ ప్రగల్భాలు పలికాడు. 180 డివిజన్ల భారీ సైన్యం పెద్ద ఎత్తున మందుగుండు సామాగ్రి, వేల విమానాలు, ట్యాంకులు, ట్రక్కులతో, నాలుగు నెలల్లో రష్యాలోని అపారమైన బొగ్గు, ఉక్కు గనులను, పరిశ్రమలను, సారవంతమైన వ్యవసాయ భూములను, సంపదను ఆక్రమించాడు. కాని లెనిన్ గ్రాడ్, మాస్కో లాంటి ముఖ్య నగరాలు ఇంకా చేతికి చిక్కలేదు. ఇంతలో కొంచెం ముందుగానే, రష్యాలో శీతాకాలం వచ్చేసింది. భయంకరమైన నెత్తురు గడ్డకట్టుకుపోయే చలి ఎముకలు కొరుక్కుతింటోంది. జర్మన్ సైనికులకు వెచ్చదనాన్నిచ్చే ఉన్ని దుస్తులు లేవు. యంత్రాలు చల్లబడి పని చేయడం లేదు. రవాణా సరుకులు మంచు కింద కూరుకుపోయాయి. జర్మన్లు విధిలేక తిరుగు ముఖం పట్టారు. రష్యన్‌సైన్యం వెనకనుండి దాడి. హిట్లర్ పతనానికి ఇది మొదటి మెట్టు ఇప్పటి నుండే ప్రపంచ యుద్ధం దిశ మారింది. కానీ, హిట్లర్ పట్టు వదలకుండా మళ్ళీ 1942 వేసవిలో మరో యుద్ధానికి తలపడ్డాడు.

గర్జించు రష్యా, గాండ్రించు రష్యా

ఇదే ప్రపంచ చరిత్రలోనే అపూర్వంగా చెప్పుకోదగిన స్టాలిన్ గ్రాడ్ యుద్ధం. రష్యన్లు ప్రతి అంగుళం భూమికోసం, ప్రతి ఇంట్లో పెరట్లో వీధిలో మెట్లపై, వీరోచితంగా పోరాడిన దేశభక్తి యుద్ధం. ఇది స్టాలిన్ నాయకత్వంలో, తీవ్రమైన జన, ధన నష్టాలకు గురవుతూ, మొక్కవోని అంకుఠిత దీక్షతో ఎదురునిల్చి ప్రతిఘటించిన ఎర్రసైన్యం త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. శత్రు సైన్యాలకు తాగడానికి నీళ్ళుదొరక్కుండా చేశారు. తిండిలేదు నవంబర్ అంతానికి జర్మన్ సైన్యాన్ని మార్షల్ ఝువోవో చక్రబంధంతో చుట్టుబుట్టాడు. అన్ని వైపు లనుండి దాడి ఆరంభమైంది. జర్మన్ సైన్యం తిరోగమనం ఆరంభించింది. తొమ్మిది లక్షల మంది జర్మన్ సైనికులు హతమయ్యారు. 18 లక్షల మంది బందీలుగా చిక్కుబడ్డారు. జర్మనీకి చెందిన 10 వేల విమానాలు, 17 వేల టాంకులు, 75 వేల మిలటరీ ట్రక్కులు ధ్వంసమయ్యాయి. దీంతో జర్మనీ వెన్నెముక విరిగినట్లయింది. రష్యా కూడా తీవ్ర నష్టానికి గురయింది. రష్యా జనాభాలో 14 శాతం ప్రజలు ప్రాణాలు కోల్పోగా, జాతీయ సంపదలో 30 శాతం నష్టమైంది. 1710 పట్టణాలు, 70 వేల గ్రామాలు ధ్వంసమయ్యాయి. ఏమయితేనేం స్టాలిన్ గ్రాడ్ యుద్ధం రెండవ ప్రపంచ యుద్ధ గమనంలో పెద్ద టర్నింగ్ పాయింట్ హిట్లర్ పతనం దాంతోనే ఆరంభమైంది. ఆ యుద్ధమే అనేక మంది కవులను, కళాకారులను ప్రపంచం మొత్తంగా ఉత్తేజపరిచింది. అప్పుడే మహాకవి శ్రీ శ్రీ- **"గర్జించు రష్యా,! గాండ్రించు రష్యా ! పర్జన్యశంఖం పలికించు రష్యా !"**, అంటూ కవితాగానం చేశాడు. ✤

ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్ళండి

నేను గ్రామ పంచాయితిలో గత నాలుగు సంవత్సరాలుగా కాంట్రాక్టు ఉద్యోగిని. మాకు ప్రతి నెల జీతాలు సరిగా అందవు. అడిగితే కొంత డబ్బు చేతిలోపెట్టి 'ఇది నా జేబులోని డబ్బు మీ బాధలు చూడలేక ఇస్తున్నాను' అంటారు సర్పంచ్. గ్రామ కార్యదర్శినడిగినా ప్రయోజనం శూన్యం. తన వద్ద ఎలాంటి రికార్డు లేదంటాడు. "సర్పంచ్‌గారు ఇంటి పన్ను వసూలు చేయాలన్నారు. నా దగ్గర రికార్డు లేదు. అదిస్తే ఇంటి పన్ను వసూలు చేస్తాను" అంటాడు కార్యదర్శి. ఇది వారి వద్ద వరుసగా పంచాయితికి వచ్చే జనరల్ ఫండ్ ఏ మాత్రందో ఎవరికి తెలియదు. ఈ విషయం కార్యదర్శితో మాట్లాడితే జనరల్ ఫండ్ నుండి జీతాలు ఇవ్వొచ్చంటారు. మా పరిస్థితి హీనంగా ఉంది. 2005-06కు టెండరు పద్ధతిపై కాంట్రాక్టు పోస్టులు భర్తీ చేస్తానని సర్పంచ్ అంటున్నాడు. ఈ విషయం గ్రామ కార్యదర్శికి చెబితే నా దగ్గర రికార్డు లేదంటున్నాడు. తగు సలహా ఇవ్వగలరు.

టి. శ్రీనివాసరావు, వలపర్ల.

జి.ఎల్.నరసింహారావు,
హైకోర్టు న్యాయవాది

దరఖాస్తు చేసి చూడండి...

మా బావమరిది ఎపిఎస్ ఆర్‌టిసి లో కండక్టరుగా చేసేవారు. ఆయనకు గుండెపోటొచ్చింది. 27.7.2001న మరణించారు. ఆయన భార్య తనకు ఉద్యోగమొద్దని రాసిస్తే ఆర్‌టిసి వారు లక్షరూపాయలు పరిహారం చెల్లించారు. ఆమెకిద్దరు కొడుకులు. ఆమె ఇప్పుడు ఉద్యోగం చేయాలనుకుంటోంది. ఆర్‌టిసిలో ఉద్యోగం రావడానికి అవకాశముందా? తగిన సలహా ఇవ్వగలరు.

ఎ. అస్లాంబాష, కర్నూలు.

మీరు కాంట్రాక్టు ఉద్యోగి కాబట్టి మీ ఎమ్మార్వో దృష్టికి విషయం తీసుకెళ్ళండి. అతడే మీ సమస్యని సామరస్యంగా పరిష్కరించగలుగుతాడు. లేదంటే మీరు లీగల్‌గా వారిని చేయగలిగింది ఏమీ లేదు. "మాకు మీ అవసరం లేదని" మిమ్మల్ని తొలగించే అవకాశముంటుంది. కాబట్టి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోండి.

ఆర్.టి.సి ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న ఉద్యోగులకే .ఆర్.ఎస్ ఇచ్చి ఉద్యోగులను కుదించుకొంటుంది. మీ బావమరిది భార్య కావాలని తనే స్వయంగా ఉద్యోగం వద్దని రాసిచ్చినందున మళ్ళీ తనకు ఉద్యోగం కావాలని అడిగే అవకాశం ఉండదు. కాని పై అధికారులను కలిసి దరఖాస్తు చేసి చూడండి

స్కూల్ = బిజినెస్

రంగారావు, రాధారాణి తమ కుమారుడి భవిష్యత్ గురించి తెగ ఆందోళన పడుతున్నారు. ఎందుకంటే వాడు గణితంలో రాణించటం లేదు. పత్రికల్లో ప్రకటనలు చూసి ఒక కార్పొరేట్ స్కూలులో చేర్చారు. మొదటి రోజు స్కూలు నుండి రాగానే వేగంగా తన రూములోకి వెళ్లిన కుమారుడిని చూసి తలిదండ్రులు ఆందోళన పడి ఏం జరిగిందోనని వెళ్లి చూశారు. బుద్ధిగా లెక్కలు చేస్తున్నాడు. ఏడాది తిరిగే సరికి స్కూల్లో ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. బిత్తర పోయిన రంగారావు దంపతులు నీలో ఈ మార్పుకు కారణం ఏమిటి నాన్నా అని అడిగారు. ఏం లేదు నాన్నా, నేను మొదటి రోజు క్లాస్ రూంలో అడుగు పెట్టగానే బ్లాక్ బోర్డు పైన ప్లస్ గుర్తు పెద్దది కనిపించింది. అంతే స్కూలంటే బిజినెస్ అని అర్థం చేసుకున్నా. లెక్కలు వచ్చేశాయి.

- ఎం.కె.ఆర్

చాలా మంది చిత్రపటాలను గోడలకు వేలాడదీస్తారు. అలాకాకుండా ఏ పటాలను ఏ గదిలో అమర్చితే బాగుంటుంది? అన్న విషయం ప్రతివారూ తెలుసుకోవాలి. చిత్రపటాలను ఎంపిక చేసుకోవడమే కాదు, వాటిని గోడకమర్చడమూ ఓ కళే.

కె. నిర్మల

చిత్రపటాలు అలంకరించడమూ ఒక కళే...

రేణు ఆఫీసు నుంచి వస్తూనే సోఫాలో కూర్చుండిపోయింది. కాసేపు కళ్లు మూసుకుని సేదతీరింది. కొద్దిక్షణాల తరువాత కళ్లు నెమ్మదిగా తెరిచింది. ఆమె కళ్లు గోడకున్న దృశ్యానికి అతుక్కుపోయాయి. ఒక్కసారిగా ఆమెకు నయాగరా జలపాతాన్ని అతిసమీపంగా చూస్తున్న భావన కలిగింది. దాంట్లో తడుస్తున్నట్లుగా అనుభూతి పొందింది. ఆఫీసులో పడిన శ్రమనూ, అలసటనూ క్షణాల్లో మర్చిపోయింది. ఇదెలా సాధ్యం? మనోజ్ తెచ్చిన వాల్‌పేయింటింగ్ వల్ల. అవును! రేణు భర్త మనోజ్‌కు వాల్‌పేయింటింగ్స్ కొనడమొక హాబీ. మీకూ మనోజ్‌లా అద్భుతమైన వాల్‌పేయింటింగ్స్ కొని మీ ఇంట్లోని వారందరినీ ఆశ్చర్యచకితుల్ని చేయాలనుందా? వాల్ పేయింటింగ్స్‌నెలా ఎంచుకోవాలో, వీటిని కొనే సమయంలో దృష్టిలో ఉంచుకోవలసిందేమిటో తెలుసుకోవాలంటే...చదవండి మరి.

గోడా....గోడమీది బొమ్మా...

మనింటికెవరైనా వచ్చి వాటిని చూశారనుకోండి.....వెంటనే వారి మనసు స్పందించాలి. వారు ఊహల్లో తేలిపోవాలి. మీ కోరికా ఇలాంటిదేనా? మార్కెట్లో ఇటువంటి వాల్‌పీసెస్‌లెన్నో లభిస్తున్నాయి. వీటినెంపిక చేసుకునేటప్పుడు వాటి రంగులు ఆహ్లాదకరంగా ఉన్నదీ, లేనిదీ పరిశీలించాలి. అంతేకాకుండా మార్గదర్శకంగానూ, సందేశాన్నందిస్తున్నట్లుగానూ ఉన్నవాటినెంచుకుంటే బాగుంటుంది. చాలామంది రకరకాల చిత్రపటాలను గోడలకు వేలాడదీస్తారు. అలాకాకుండా ఏ పటాలను ఏ గదిలో అమర్చితే బాగుంటుంది? అన్న విషయం పై ప్రతివారూ ఓ అవగాహనేర్పరుచుకోవాలి. ముఖ్యంగా గోడరంగును దృష్టిలో ఉంచుకోవాలి. దానికి సరిపడే రంగుగల వాటినే ఎన్నుకోవాలి. అప్పుడే అవి మరింతగా





చూపరులనాకట్టుకుంటాయి. చిత్రపటాలనెంపిక చేయడమే కాదు, వాటిని గోడకమర్చడమూ ఓ కళే.

ఏ రూంలో ఏది?

డ్రాయింగ్ రూంలో చక్కని సీనరీలు, దేశనాయకుల చిత్రపటాలు, వెల్‌కం లాంటివి గోడకమర్చాలి. పక్షులు, భావాత్మకంగా ఉండేవి లివింగ్‌రూంలో అమర్చొచ్చు.

పిల్లల గదిలో...

"ఒరేయ్ పిల్లలూ... మీకిష్టమైన బొమ్మలేవో మీరే పెట్టుకోండి" అని చూడండి. "హాయ్... మా అమ్మెంత మంచిదో" అని సంబరపడతారు వారు. ఈ రూపంలోనూ పిల్లలనూ, వారి భావనలనూ తీర్చిదిద్దొచ్చు. వారికంటూ గది కేటాయించగలిగితే వారిష్టపడి ఎంచుకున్న పోస్టర్లను వారి అభిరుచికనుగుణంగా అమర్చుకోమని చెప్పాలి. క్రీడాకారులు, జంతువులు, పక్షులు, పిల్లల చిత్రపటాలే కాకుండా వారికి నచ్చేరంగుల్లో ఉన్న ఇతర పటాలను, ఫోటోఫ్రేములను పిల్లల అభిరుచికనుగుణంగా అమర్చాలి. పెద్దల బెడ్‌రూంలో ఆ దంపతుల అభిరుచికి తగినట్లుగా మరీ ముదురురంగుల్లో కాకుండా లేతరంగుల్లోని వాల్‌పీసెస్‌ను అమర్చుకోవాలి. ప్యామిలీ ఫోటోనూ ఉంచొచ్చు. ఫోటోగ్రాఫ్స్, అయిల్‌పేయింట్స్, ఇతర పటాలకు బ్లాక్ అండ్ వైట్, గ్రే, డల్ సిల్వర్ కలర్‌ఫ్రేములనమర్చాలి. అప్పుడవి చూడడానికెంతో ఆకర్షణీయంగా ఉంటాయి.

కళాత్మకంగా...

వాల్‌పీసెస్‌ను ఒకే వరుసలో అమర్చకూడదు. మరీ ఎత్తుగా....అంటే ఫ్యానుగాలికి దగ్గరగా ఉండకూడదు. వీటినెంచుకునేటప్పుడు, అమర్చేటప్పుడు శ్రద్ధను, కళాత్మకతను ప్రదర్శించాలి. చూడగానే అందరి కళ్లలో పడేట్లుండాలి. ఈ చిత్రపటాలు రంగును కోల్పోయినా, వాటి అందం తగ్గినట్లనిపించినా వెంటనే తీసేయాలి. ఆ స్థానంలో కొత్తవాటినమర్చుకోవాలి. ఈ వాల్‌పేయింటింగ్స్ పై దుమ్ము పేరుకోనివ్వకూడదు. వీటిని ప్రతిరోజూ శుభ్రపరుస్తుండాలి.

ఫర్నిచర్, ఇతర షో పీసెస్‌లు గదికెంత అందాన్నిస్తాయో... వాల్‌పీసెస్ అంతే సౌందర్యాన్నిస్తాయని తెలుసుకోవాలి. ఈ వాల్ పెయింటింగ్స్ ఆ ఇంటి యజమానుల మనస్తత్వానికీ, అభిరుచికీ, ఊహాశక్తికీ తార్కాణం. ✤

శారీరకాకర్షణ అంతబలమైనది. ఇదే యుక్తవయస్కులను ఇట్టే ఆకర్షణలో పడేస్తుంది. ఈ మధ్య కాలంలో యువతీయువకులు ఏకాంతంగా గడపటానికి "డేటింగ్"వంటి కార్యక్రమాలకు పూనుకోవటానికీ ఈ పరస్పర ఆకర్షణే ప్రధాన పాత్ర పోషిస్తోందని పలువురంటున్నారు.

హిప్నో కమలాకర్
కౌన్సిలింగ్ సైకాలజిస్ట్
పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్, ఫోన్ : 9849130141

ప్రేమ పై శోధన... పరిశోధన

ఎందువల్ల ప్రేమ పుడుతుందో ఎవరికీ తెలియదు. పురాణ కథల్లో లాగా "మన్మథుడు బాణం వేయడం" అనే కారణానికి బదులుగా ప్రత్యామ్నాయ కారణాన్నెవరూ ప్రతిపాదించలేకపోయారు. రసాయనిక శాస్త్ర సిద్ధాంతం లాగా దీనికెవరూ ఓ సమీకరణాన్ని కనుక్కోలేకపోయారు.

వయస్కొంతమా....మజాకా!

ఇంత సంక్లిష్టమైన ప్రేమను మన టీనేజీ పిల్లలు చాలా తేలికగా ఉపయోగించేస్తూంటారు. ఒక వ్యక్తి తారసపడగానే ఏదేదో ఊహించేసుకుని, అదే నిజమనుకుని భ్రమిస్తారు. అంతవరకే పరిమితమైతే ఫర్వాలేదు. భ్రమలూ, ఊహాలూ ఈ వయసులో సర్వసామాన్యమేనని సరిపెట్టుకోవచ్చు. కాని ఈ తరం పిల్లలు దీనిని మరింత సీరియస్‌గా తీసుకుని అదే పనిగా ప్రేమించుకుంటూ, ఆ ప్రేమ వ్యవహారాలలో పీకలదాకా కూరుకుపోయి తమకు తాము కీడుచేసుకుంటారు. అలాగే తమ చుట్టూ ఉన్న వారికీ హాని కలిగిస్తారు. తమలో వెల్లివిరుస్తున్న మనోభావాల వెనుక దాగిన మర్మమేమిటో తెలుసుకోలేక తికమకపడిపోతూ అబ్సెసివ్ మరియు కంపల్సివ్ భావాలకు లోనవుతారు. ఫలితంగా తీవ్రమైన సంక్షోభ పరిస్థితులకు ఆలవాలమై పోతారు. ఈ నేపథ్యంలోనే ఆత్మహత్యలు, అత్యాచారాలు, హత్యా ప్రయత్నాలు, దాడులు చోటుచేసుకుంటున్నాయి. కొంతమందిలో ఈ ఉన్మాద ప్రవృత్తులు పెచ్చుమీరుతాయి. ఇలాంటి వారు హత్యలు చేయడం, జైలు పాలు కావడం, తమ ప్రాణాలను హరింపచేసుకోవడం మొదలైన చర్యలకు పాల్పడతారు. తమ బంగారు భవితవ్యాన్ని పణంపెట్టే చర్యలకు పూనుకుంటారు.

టీనేజీ పిల్లల పోకడిలా ఉండబట్టే భావుకులు సైతం ఇది కేవలం ఇన్‌ఫాక్ట్యుయేషన్ అని తేల్చారు. మనుషుల మధ్యేర్పడే ఈ పరస్పరాకర్షణ వల్ల సంభవించే విషయాలను పరిశీలిస్తూ, సాంఘిక మనో విజ్ఞాన విశ్లేషకులు మాత్రం కొంత పరిశోధించటానికి ప్రయత్నం చేసారు, చేస్తున్నారు.

పైపై మెరుగులే అయినా...?

మనుషులలో ఏర్పడే పరస్పరాకర్షణకు "భౌతిక స్వరూపం" ఒక ముఖ్యమైన మూలంగా కన్పిస్తుంది. చక్కగా కన్పించే నర్సరీ పిల్లలు, యుక్తవయస్కులు, వయోజనులు ఎవరైనా కానివ్వండి, చూసిన వెంటనే మళ్లీ చూడాలన్పించడం సాధారణమైన విషయం. అందుకే పైకి కన్పించే అందానికి మానవులు ప్రాముఖ్యతనిస్తారు. ఆకర్షింపబడటానికి మనిషి ఇంత ప్రాధాన్యతనిస్తాడు కాబట్టి, ఎవరినయినా, ఆకట్టుకోవాలనే వ్యక్తి ఎవరికైనా సరే కాస్త అందంగా ఉండటానికి ప్రయత్నిస్తాడు. మార్కెట్‌లో కంటికి నదురుగా కన్పించే వస్తువులే త్వరగా అమ్ముడుపోతాయి. "పైకి కన్పించేదెప్పుడూ సరైంది కాదు. దానిని బట్టి మనం మంచీచెడులను అంచనా వేయలేం" అని చాలామంది అంటుంటారు. ఇలాంటి వారే చాలా త్వరగా పైపై అందాలకు లొంగిపోతూంటాడు. "ఒక పుస్తకాన్ని, దాని కవర్‌పేజీని బట్టి అంచనా వేయలేం" అని తెలిసినప్పటికీ, కవరుపేజీ చక్కగా, కలర్ ఫుల్‌గా ఉంటే తప్ప ఎవ్వరూ కొనుక్కోరు. అందం శారీరకమైందికాదు. మానసికమైంది. "ముఖమెలా ఉంటేనేం, మనసందంగా ఉండాలి గానీ" వంటి పదాలు కేవలం పదాలుగా మాత్రమే రాణించగల్గుతాయి. శారీరకాకర్షణ అంతబలమైనది. ఇదే యుక్తవయస్కులను సైతం ఆకర్షణలో పడేస్తోంది. ఈ మధ్య కాలంలో యువతీయువకులు ఏకాంతంగా గడపటానికీ, "డేటింగ్"వంటి కార్యక్రమాలకు పూనుకోవాటానికీ ఈ పరస్పర ఆకర్షణే ప్రధాన పాత్ర పోషిస్తుందని పలువురంటున్నారు.

అందానికే పెద్దపీట

డయాన్, బెర్‌షేడ్, వాల్‌స్టర్‌లు, "శారీరకాకర్షణ, అవతలి వ్యక్తులయొక్క (1) మూర్తిమత్వం (2) ప్రవర్తనలను అంచనా వేయటంలో సానుకూల ప్రభావం చూపుతుంద"ని కనుగొన్నారు. ఈ పరిశీలకుల బృందం కొంతమంది వయోజనులకు, యువతీయువకులకు అందంగా కన్పిస్తున్న వ్యక్తుల ఫోటోలు చూపించారు. అప్పుడు వారంతా ఫోటోలలో అందంగా కన్పించేవాళ్లని, లైంగికాకర్షణ ఉన్న వ్యక్తులుగానూ, ఆసక్తికరమైన వారుగాను, బలమైన వారుగా, సోషల్‌గా ఉండే వ్యక్తులని భావించారు. ఇదే బృందం, మరోప్రశ్నకు సమాధానంగా శారీరకాకర్షణ, ఉద్యోగంలో ఉన్నతస్థాయికి అర్హతగానూ భావించారు. మంచిమొగుడు దొరకాలన్నా, ఆకర్షణీయంగా కనబడడమవసరమన్నారు. కాలేజీలో చదివే విద్యార్థుల్లో ఎక్కువ మంది, అందమైన, తెలివైన, వారితోనే 'డేటింగ్'కు ఇష్టపడుతున్నట్లుగా ఈ మధ్య సాగిన పరిశోధనలు వెల్లడి చేస్తున్నాయి. ఈ పోకడ పాశ్చాత్యదేశాల్లోనే కాదు మన సాంఘిక వాతావరణంలోనూ స్పష్టంగా కన్పిస్తుంది. పైకి మాటలలో, అందానికి ప్రాముఖ్యతనిస్తునట్టుగా కనబడకపోయినా, ఆc అందానిదేc ఉంది? కొరుక్కు తింటామా, ఏcవన్నానా? అని తేల్చేసినా, పలు సాంఘిక చర్యలలో అంతర్గతంగా ఈ అందానికి, ఆకర్షణీయంగా కనబడే వ్యవహారానికి పిల్లలు, పెద్దలు పెద్దపీట వేస్తూనే ఉన్నారు. పెళ్లి సంబంధాలు చూసేటపుడు వధూవరులు, రూపసులుగా ఉంటే 'టెర్మ్స్ & కండిషన్స్' కాస్త ఉదారంగా ఉంటాయి. తక్కువ అందం కల్గిన వధువు అందుకు ప్రాయశ్చిత్తంగా ఎక్కువ వరకట్నం ఇవ్వవలసి ఉంటుంది. "అందమెలాగూ లేదు. ఒక 'ల'కారమైన పెంచనంటే ఎలా" అంటూ పెళ్లిళ్ల పేరయ్యలు సణుగుతారు. ప్రతి ఆఫీసులలోనూ అడుగుపెట్టగానే కంటికింపుగా కనిపించే రిసెప్షనిస్టు తప్పనిసరి. ఇంటర్వ్యూకెళ్లేటపుడు బండెడు సర్టిఫికెట్‌లు, బరువైన రికమెండేషన్‌లతో పాటు అందంగా మంచి చొక్కా వేసుకుని, ఆడపిల్లయితే కురులు సవరించుకుని వెళ్లకతప్పదు. అందానికి వెయిట్ ఇవ్వకుండా, 'వర్త్'కే వెయిట్ ఇచ్చేటట్టేయితే ఇంతగొడవెందుకు. ✤

"నల్లరంగు చెవి ఉన్న తెల్లటి గుర్రాలు ఎనిమిది వందలు నాకు గురుదక్షిణగా కావాలి"

మూలం : అనుపమా నిరంజన

అనుసరణ : వి. నాగరత్న

(10 వ భాగం)

(గతవారం కథలో...)

గురుదక్షిణ గుర్రాలకోసం మారకం వలే మాధవిని హర్యశ్వుడికి అప్పజెప్పి గాలవుడు చెప్పకుండా వెళ్లిపోయాడు. కొన్నాళ్లకు గర్భవతైన మాధవిని తన వంశాకురమైన కుమారుడినే కనివ్వమని రాజడిగితే, అది తన చేతిలో ఎట్లా ఉంటుందని విస్తుబోయింది...ఆ తరువాయి కథ చదవండి...

మాధవి

హర్యశ్వుడికి పౌరుగురాజును ఓడించి రాజ్యాన్ని గెలుచుకున్నప్పుడు కూడా ఇంత సంతోషం కలగలేదు. తనకీసారి కొడుకే పుడతాడనే గట్టి నమ్మకం నాటుకోవడంతో ఒక అలౌకికమైన అనుభూతికి లోనయ్యాడు. మాధవి పొట్టను తడుముతూ, చుంబిస్తూ 'వేగంగా నడవద్దు, అనవసరమైన ఆలోచనలు చేయొద్దు, ఆందోళన చెందొద్దు' అంటూ పదేపదే జాగ్రత్తలు చెప్పసాగాడు.

మాధవికి ఇదంతా విస్మయంగా, విడ్డూరంగా వుంది. ఇన్నాళ్ళూ అతని కళ్ళలో కామమే తప్ప ఇలాంటి మధురప్రేమను రుచిచూడలేదు. హత్తుకున్నా, ముద్దులు కురిపించినా అందులో తపన, తమకమూ, ఆతృత తప్ప ఆర్ద్రత ఎన్నడూ ద్యోతకమవలేదు. ఈ క్షణంలో చూపిస్తున్న లాలన పెంపుడుతల్లిని గుర్తుకుతెచ్చింది.

అంతలోనే గొప్ప సందేహంతో "రాజా, ఇది నామీద ప్రేమ కాదుకదూ, పుట్టబోయే బిడ్డమీదే కదూ" అంది.

"నీకేం తెలుసు, నేనెంత తపించిపోతున్నానో.. వారసుడు లేకపోతే ఈ సామ్రాజ్యం దాయాదులపాలవుతుంది. నా వంశం నిర్వీర్యమౌతుంది"

ఆ మాటతో తన అనుమానం నిజమని స్పష్టమై నీరుకారింది. కానీ అంతకంటే రెట్టించే సాహసంలేక ఎప్పట్లాగే మట్టిబొమ్మలా మారిపోయి మౌనంగా వుండిపోయింది.

హర్యశ్వుడు చాలా హడావిడే చేశాడు. రాజవైద్యుణ్ణి పిలిపించి ఆమెని తరచు క్షుణ్ణంగా పరీక్షిస్తూండమని, వంటబ్రాహ్మణుడిని పిలిపించి ఆమెకి ఇష్టమైన వంటలు, పిండివంటలు కనుక్కుని చేయమని పురమాయించాడు. అలాగే విదూషకుడిని రప్పించి మాధవి మధ్యాహ్న భోజనానంతరం విశ్రమించేవరకూ హాస్యపూరితంగా మాట్లాడి నవ్వించాలని చెప్పాడు. ఇక దాసీజనం, పరిచారికలకు చెప్పిన జాగ్రత్తలకు అంతులేదు. రాజాస్థానంలోని అధికారులందరికీ విందుభోజనం ఏర్పాటుచేశాడు. కొడుకు పుట్టిననాడు వారందరికీ జీతాలు పెంచుతానని ప్రకటించాడు. భోజనానంతరం ఆస్థాన కళాకారులచేత అనేక సంగీత, నృత్య కార్యక్రమాలు ఏర్పాటుచేశాడు.

రోజులు గడుస్తున్నాయి. కేవలం రాజాజ్ఞే కాక మాధవి మంచితనాన్ని అనుసరించి పరిచారికలు ఎంతో స్నేహంగా, ప్రేమగా వుంటున్నారు.

ఆవేళ వాతావరణం ఎంతో ఆహ్లాదంగా వుండటాన రాజు వేటకు వెళ్ళాడు. మాధవి ఉద్యానవనంలో కూర్చుని పూవులపై వాలుతున్న

అన్న గురువు గారి కోరికను ఆ శిష్యుడెలా తీర్చాడో ఈ సీరియల్‌లో చదువుతున్నారు.

సీతాకోకచిలుకలను గమనిస్తోంది.

అంతలో కనకాంబరి వచ్చి "మాధవీ, నిన్ను మహారాణీగారు రమ్మంటున్నారు" అంది.

మహారాణీ, ఇతర రాణీవాస స్త్రీలు అందరూ అంతఃపురంలో వుంటారన్న మాటేగానీ పరస్పరం చూసుకునే అవకాశమే వుండదు. విశాలమైన గదులు ఎవరివి వారికుంటాయి. ఆఖరికి తోట కూడా విడివిడిగా వుంటుంది. దర్బారులో ఏమైనా కార్యక్రమాలు చూసినా గోషా పాటించడాన స్పష్టంగా కనిపించరు. రాజు ఎవరితో వుండాలనుకుంటే అక్కడికి వెళ్తాడు. ఇక దాసీజనం అందరినీ చుట్టబెడతారు.

ఇదివరలో రెండుసార్లు మహారాణీ తనపై కినుకవహించిందని కనకాంబరి చెప్పినా పట్టించుకోలేదు. ఇప్పుడు రమ్మని కబురుపంపేసరికి మాధవి వున్నపళాన లేచింది. కనకాంబరి చేయి పట్టుకుని తీసికెళ్ళి మాధవిని లోనికి పంపి, తాను బయట నిలబడింది.

మాధవి సందేహంగా నిలబడింది. రాణీకి సుమారు ఏభయ్యేళ్ళుంటాయి. మంచంపై వెనక్కివాలి, కాళ్ళారజాపుకుని కూర్చుంది. ఆ దర్పాదర్పాలకి అంతరాయం కలిగించకుండా అలాగే కూర్చుని "రా, ఇలా కూర్చో" అంది. ఆ గది కూడా మాధవిగదిలాగే వుంది.

మాధవి వెళ్ళి మంచంపక్కనున్న ఒక ఆసనంపై కూర్చుంది.

ఆ అపూర్వమైన అందం చూస్తే రాణీకి ఈర్ష్య కలిగింది.

"నిన్నెందుకు పిలిపించానో తెలుసా?" గంభీరంగా అడిగింది రాణి.

"చెప్పకుండా ఎలా తెలుస్తుంది?" సౌమ్యంగానే బదులడిగింది మాధవి.

"మహారాజుగారికి ఏం మంత్రం పెట్టావో కనుక్కుందామని. నువ్వొచ్చాక నా అంతఃపురానికి రావడమే మానుకున్నారు తెలుసా?"

"నాకు మంత్రశక్తులే తెలిస్తే ఇలా వుండేదాన్ని కాదు" అంది దుఃఖం పెల్లుబకగా.

తన బాధే తప్ప మాధవి విషాదాన్ని పట్టించుకునే స్థితిలో లేని రాణి "నీకు ఇచ్చిన ప్రాధాన్యతకు పొంగిపోతున్నట్లున్నావులే గానీ నువ్విక్కడుండేది కేవలం సంవత్సరమేనని మర్చిపోకు" అంది రాణి అక్కసుగా.

"ఒక సంవత్సరమా?! ఆ తర్వాత?" ఆశ్చర్యంతో తల తిరిగిపోతుండగా అడిగింది మాధవి.

"అబ్బ, ఎంత బాగా నటిస్తున్నావు? ఈ మాయలు, బూటకాలతోనే ఆయన్ని ఆకట్టుకున్నావు"

మాధవికి చెప్పలేనంత అవమానంగా అనిపించింది. 'ఈ వృద్ధరాజును తానసలు ఇష్టపడలేదని పరులకు ఎలా తెలుస్తుందిలే? తమరాయన్ని గదిలో బంధించుకోండి, ఆయనగారిమీద నాకెలాంటి మమకారమూలేదు' అనాలనిపించినా తమాయించుకుంది.

రాణీకి లోపల రగిలిపోతోంది. సంవత్సరం తర్వాత ఆ గాలవుడొచ్చి తీసికెళ్తాడనే తాను విన్నది. కానీ మగబిడ్డ పుడితే ఒకవేళ రాజు మనసు మార్చుకుని, తక్కిన గుర్రాలు కూడా ఎలాగోలా ఏర్పాటుచేసి మాధవిని పట్టమహిషిని చేస్తాడనే సందేహం ఆమెని పట్టిపీడిస్తోంది. అప్పుడు తానూ తన పిల్లల గతీ ఏమిటని మథనపడుతోంది. అయితే ఈ మాటలేవీ స్వయంగా రాజుతో అనే ధైర్యంలేక తన కోపాన్ని మాధవిముందు వెళ్ళగక్కి తన కసి తీర్చుకుంటోంది. మాధవికి రాణీగారి మానసిక పరిస్థితి, నిస్సహాయత అర్థమై రెట్టించలేదు. కాసేపు అలాగే అవమానపూరితమైన మాటలను సహించి వెనుతిరిగింది.

గాలవుడు మళ్ళీ వచ్చి తనను తీసికెళ్తాడనేది ఆమెకి కొత్త సంగతి.

అలాని రాజు తనతో మాటమాత్రం చెప్పలేదేమని వగచింది. అంతలోనే అతడికి తన శరీరమే తప్ప మనసు అక్కర్లేదుకదాని నిట్టూర్చింది.

అంతఃపురం దాటి బయటికొచ్చాక కనకాంబరి అనుసరించింది. ఇద్దరూ మౌనంగా మాధవి మందిరంలోకి వచ్చాక "కనకా, తలుపు గడియవేసిరా" అని బావురుమని ఏడ్చింది.

"వూరుకో మాధవీ, ఆవిడేమైనా నొప్పించినా పట్టించుకోకు" అంది కనకాంబరి.

"ఎవరో ఏమో అన్నారని కాదు కనకాంబరీ, నా స్థితి నాకే అంతుపట్టక దుఃఖం ముంచుకొస్తోంది. గాలవుడు మళ్ళీ వచ్చి తీసికెళ్తాడట. ఎక్కడికి, నా తండ్రి దగ్గరికా?"

"అయ్యో ఈ సంగతి నీకు తెలీదా మాధవీ?" అంటూ హర్యశ్వుడి ఒప్పందం గురించి చెప్పింది.

విని స్థాణువయింది మాధవి.

"అయితే కేవలం ఒక సంవత్సరం నాతో గడపడానికి ఒప్పందం కుదుర్చుకున్నాడా రాజు? ఇది పెళ్ళి ఎటూ కాదు సరే అసలు దీన్ని ఏ రకమైన సంబంధం అంటారు కనకాంబరీ? నేనొక ఉంపుడుకత్తెతో సమానం... అంతే కదూ" అంటూ బోరున ఏడ్చింది మాధవి.

మాధవి అంత విరక్తిగా, నిస్తేజంగా మాట్లాడేసరికి కనకాంబరికి కూడా దుఃఖం పొంగుకొచ్చినా అణచుకుని ఓదార్చేందుకు ప్రయత్నించింది.

"నువ్వే చెప్పు కనకాంబరీ, ఈ సంబంధాన్నేమంటారు?" అంటూ పొర్లిపొర్లి ఏడుస్తోంది.

"మన రాజుగారి దగ్గర ఎనిమిదివందల గుర్రాలు వున్నట్లయితే నిన్ను పూర్తిగా తనతోనే వుంచుకునేవారు మాధవీ. ఆయనకి నువ్వు బాగా నచ్చావు, ఆ మాట మాత్రం నిజం" అంది కనకాంబరి.

"మగవాడు.. అందులోనూ మహారాజు కదా ఎందరు నచ్చితే అందర్నీ వుంచుకుంటాడు. మోజులు, మోహాలే తప్ప ప్రేమలు, అనుభూతులూ వుండవు. చూడు.. ఆవిడేమో తన దగ్గరకు రాలేదని వాపోతోంది. ఇక్కడేమో నా ఇష్టంతో ప్రమేయంలేకుండా నన్ను లోబరచుకున్నాడు. అయినా రాజును అనుకుని ఏం లాభం, రెండొందల గుర్రాలకోసం నన్ను మారకం వేస్తాడా ఆ గాలవుడు? అతనికా ఆ హక్కు ఎక్కణ్ణించి వచ్చింది, నా తండ్రి కాదు ఇచ్చింది?!"

"వూరుకో మాధవీ, నువ్వు బాధపడితే చూడలేను"

"ఈ మగవాళ్ళు మనని మనుషుల్లా చూడరా?" అంటూ కనకాంబరిని కావిలించుకుని వెక్కివెక్కి ఏడ్చింది మాధవి.

ఇంకా వుంది.

మహారాజు హర్యశ్వుడు ఆశించినట్లు మాధవికి కొడుకే పుడతాడా?

ఆమెపై, ఆమె భావనలపై, ఆమె చేతిలో లేని సంతానశక్తిపై రాజుగారి ఆధిపత్యం పట్ల మాధవి ఏమని బాధపడింది?

ఒకవేళ కొడుకే పుడితే ఆ తరువాత గడువుతీరిందని మాధవి పరిస్థితి ఏమిటి ?

వచ్చే సంచికలో...

క్యాంపస్ ఛాట్

శంకర్

టీ షర్ట్ సందేశాలు

"షేర్ మీ..." అని క్యాప్షన్ రాసున్న టీ షర్ట్ వేసుకున్నాడు "దీపూ" అని ఫ్రెండ్స్‌చేత పిలిపించుకునే దీపక్ కుమార్. సిటీబస్సు డ్రైవర్ ఇటెక్కడ్దని వారిస్తూ తెలంగాణా యాసలో అనరాని మాటన్నా లెక్కచేయకుండా ముందువైపునుంచే ఎక్కాడు. కాలేజీ గర్ల్‌స్టూడెంట్స్ తన టీ షర్ట్ సందేశం చూడాలనుకున్నాడో ఏమో గానీ డ్రైవర్ తిట్ల బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌తో కంటపడ్డాడు. కండక్టర్ కూడా చెప్పడంతో చేసేదిలేక గర్ల్స్‌ను దాటుకుంటూ వెనెక్కి నడిచాడు. దీపూ లాగే క్యాప్షన్ టీ షర్ట్‌లతో చాలామంది కాలేజీ క్యాంపస్‌లలో, క్యాంటీన్‌లలో, బిగ్గరగా మాట్లాడుతూ ఓ గుంపుసమేతంగా కనబడు తుంటారు.



"మై డాడ్... మై ఏటిఎమ్" క్యాప్షన్ ఉన్న బ్లూ టీషర్ట్ వేసుకుని మధ్యపాపిడి తీసి, మొహానికి అటూఇటూ చిందరవందరగా వెంట్రుకలను వదిలేసి ఇటీవలి కొత్త స్టయిల్‌తో కాలేజీ క్యాంటీన్‌లో ఫ్రెండ్స్‌తో నిలబడ్డాడు లోకేష్, ఫస్ట్ బియస్సీ. ఈ బృందానికి కొద్ది దూరంలో తమ క్లాస్ కాకపోయినా తమ కాలేజీ అమ్మాయిలు టీ షర్ట్ రాతలు కనబడేంతదూరంలో కూర్చొని ఉన్నారు. అప్పుడప్పుడు తమవైపు చూస్తున్నారనిపించేసరికి ఈ టీ షర్ట్ బృందానికి ఎక్కడలేని తాత్కాలికానందలహరి!

"పోయిటిక్‌గా ఉన్న క్యాప్షన్ టీ షర్ట్‌లంటే నాకు చాలా ఇష్టం" అంటున్నాడు రఘునాథ్. అతను ఐఐటి కోచింగ్ తీసుకుంటున్న ఒక ప్రైవేట్ కార్పోరేట్ కాలేజీ హాస్టలర్. ఇలా అన్నాడుకదా ఇతనిదెంత కవితాహృదయమోనని ఆనందపడిపోతాం. కానీ రఘు వేసుకున్న టీ షర్ట్ మీద "నో ప్రోబ్లెమ్..." అని మాత్రమే ఉంది. "ఇందులో ఏం కవిత్వముంది యార్" అని కొంచెం క్లోజప్‌లో అడిగామనుకోండి... అతనూ ఓ క్లోజప్ స్మైల్‌గా ముసిముసి నవ్వులు నవ్వుతాడు. రఘునాథ్ చదివేది కో ఎడ్ కాలేజీ అని తెలిశాక గానీ ఆ నవ్వులోని అర్ధాన్నీ, "నో ప్రోబ్లెమ్" టీ షర్ట్ రాత కవిత్వార్థాన్ని మనమర్థం చేసుకోలేం. తను ధరించిన రెడీమేడ్ చొక్కాపై రాసిన సూక్తిని మంచిగా ఆచరిస్తే ఎవరైనా ఏమంటారు చెప్పండి! నా వల్ల ఏ సమస్య రానివ్వను...నేను ఎవరికీ సమస్యకాను అన్నట్లుంటే మంచిదే కదామరి! తల్లిదండ్రులెంత సంతోషిస్తారో ఆలోచించండి. అలాంటబ్బాయి నో ప్రోబ్లెమ్ అన్నా బాగానే ఉంటుంది. అలాంటి భావాలే ఫాషనైతే ఇక చెప్పేదేముంటుంది? కానీ కొందరు కుర్రాళ్లు గూఢార్థంగా ఈ టీషర్ట్ మెసేజ్ విసురుతున్నారు మరి. తమవైపు ఏ అమ్మాయైనా చూడకపోతుందా...లేకపోతే తమకు క్లోజవుతున్న అమ్మాయికి విజువల్‌గ్యారంటీ స్లోగన్‌లా అయినా కావచ్చు అనుకుంటున్నారు. పోనీలేండి...నిజంగానే అమ్మాయిలకు ఏ ప్రోబ్లెమ్ కలిగించకుండా ఉంటే స్త్రీ పురుష సంబంధాల్లో ఓ మంచి స్నేహం నెలకుంటుంది.

ఇటువంటిది కాదు గానీ...మరో రకమైన గ్యారెంటీ రాత రాసున్న ఒక టీ షర్ట్ వేసుకుని ఒకతను సిటీబస్సు దిగాడు. అతనివెంట వెళదాం...చూడ్డానికి రఫ్‌గానే ఉన్నాడు మనవాడు. అతని నడకలో...చూపులో ఎవరినో అనుకరిస్తున్నట్లుగా ఉంది కదూ... అవును అతనిలో అపరిచితు డావహించాడు మరి! మధ్యపాపిడి, మొహానికి అటూఇటూ వెంట్రుకలు షరా మామూలే...ఒక్కటి తప్ప. ఆ సినిమా అపరిచితుడు ఏ అన్యాయాన్ని సహించడు. ఈ అపరిచితుండు ఏ అన్యాయాన్ని అసలు చూడడు. పట్టించుకోడు. ఒకోసారి తనే ఓ అన్యాయానికి ఒడిగట్టినా ఆశ్చర్యపడక్కర్లేదు. నిర్లక్ష్యంగా చేతులు పారేస్తూ...నోట్లో ఏమీ లేకపోయినా నములుతూన్నట్లు వెళుతు న్నాడతను. అతనా కాలేజీలో ఇంటర్ సెకండియర్ అయినా ఏ డిగ్రీ సీనియరో అన్నంతగా దర్పాన్ని ప్రదర్శిస్తున్నాడు. "హాయ్ సుధీర్..." అని పిలుపుతో ఆగాడు. అటూఇటూ చూసి "అక్కడ నుంచుందాం...రారా" అంటూ వెళుతున్నవారిద్దరితో పాటు మనం కూడా వెళదాం పదండి.

కాలేజీ కారిడార్ పిట్టగోడ మీద స్నేహితుణ్ని కూర్చోబెట్టి సుధీర్ మాత్రం నించునే ఉన్నాడు. ఊరకే నించోలేదు. తన బోర విరుచుకుమరీ నిలబడ్డాడు. ఎందుకంటే సుధీరేసుకున్న టీ షర్ట్ మీద "ఎఫ్‌బిఐ" అని పెద్ద అక్షరాలున్నాయి. అంటే "ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్విస్టిగేషన్" అని మనందరకూ బాగా తెలుసు. అలా అనుకునేరు...తప్పులో కాలేసినట్లవుతుంది. మన సుధీర్ ధరించిన "ఎఫ్‌బిఐ" అది కాదండీబాబూ! "ఫిమేల్ బాడీ ఇనస్పెక్టర్" అని.

స్త్రీ శరీర తనిఖీ అధికారట అతను అని సుధీర్ అండ్‌కో నిలబడ్డ కారిడార్‌లో క్లాసుకెళుతున్న సునీతను, ఆమె క్లాస్‌మేట్ రమను అడిగితే..."అంత సీను వాడి మొహానికి లేదులేండి" అని కొట్టిపారేసింది. ఇలా అనిపించుకోవడమేమన్నా బాగుందా చెప్పండి? అయినా సుధీర్ ఇలాంటి కామెంట్లను విన్నాడో లేదో, లేక పట్టించుకోలేదో గానీ అలా ఇంకా ఆడపిల్లలకు తనూ తన టీ షర్ట్ సందేశం కనబడేలాగా నిలబడుతూనే ఉండిఉంటాడు.

ఇలా అనేకం చెప్పుకోవచ్చు. ఒక మోహన్ "నో గర్ల్ ఫ్రెండ్...నో టెన్షన్" అని, ఎందరో కుమార్‌లు "ఫాలో మీ..." అని, మరెందరో సురేంద్రలు "ఐ యామ్ ఫర్ యూ" అని ఎన్నెన్నో కాప్షన్, స్లోగన్, లోగో టీ షర్ట్‌లు కొని ధరిస్తున్నారు. "ఇలాంటివి మాకు చూపించేందుకే వేసుకుంటున్నారు. నో డౌట్. మమ్మల్ని ఎట్రాక్ట్ చేసుకోడానికేననుకోండి. బట్ మేం లైట్‌గా తీసుకుంటాం. అంత సీరియస్‌గా తీసుకోం...కానీ వాళ్ల తంటాలు వాళ్లవి. ఏం చేస్తాం. పూర్ ఫెలోస్..." అని ఆరోరా కాలేజీ విద్యార్థిని సుభాషిణి అంటోంది.

"99% ఆఫ్ ది వుమెన్ ఇన్ ది వరల్డ్ ఆర్ బ్యూటిఫుల్"(ప్రపంచంలో ఉన్నవాళ్లలో నూటికి తొంభైతొమ్మిదిమంది ఆడవాళ్లు అందగత్తెలు) అని ముందు వైపు, "అండ్ రిమైన్ 1% ఆర్ ఇన్ మై కాలేజ్"(మిగిలిన ఆ ఒక్క శాతం మా కాలేజీలో ఉన్నారు) అని వెనుకవైపు రాసున్న టీషర్ట్ వాలా ను చూస్తే పూర్ ఫెలో అనక ఏమంటారు చెప్పండి మరి! మరీ పూరెస్ట్ పూర్ ఫెలో!! ✤



ఈ సినిమాను ప్రేక్షకులాదరిస్తారా లేదా అని వీసమెత్తుకూడా ఆయనాలోచించలేదు. ఆయనలా భయపడుంటే ఇలాంటి గొప్ప సినిమాను తెలుగు ప్రజలు కోల్పోయేవారేమో.

పులగం చిన్నారాయణ

మాలపిల్ల' 1938లో ప్రారంభమవుతున్న రోజుల్లో మాస్టర్ వేణు మద్రాసు వచ్చాడు. అక్కడ గిరీస్ మ్యూజియం నడుపుతున్న డాక్టర్ గిరి, హార్మోనియం వాయించడంలోని వేణు అద్భుతమైన ప్రజ్ఞను గమనించి మద్రాసు పిలిపించారు. సంగీత దర్శకుడు భీమవరపు నరసింహారావుకి పరిచయం చేశారు. ఆయన కూడా వేణు వాయిద్య నైపుణ్యాన్ని చూసి 'నీలాంటివాడు చిత్ర పరిశ్రమకెంతో అవసరం' అని 'మాలపిల్ల' చిత్రానికి హార్మోనిస్టుగా తన దగ్గర సహాయకుడిగానూ తీసుకున్నారు. మాస్టర్ వేణు 'మాలపిల్ల' చిత్రంలోని అన్ని పాటలకూ సహాయకుడిగానూ, హార్మోనిస్టుగానూ పని చేశారు. ఇలా ప్రముఖ సంగీత దర్శకుడు మాస్టర్ వేణు సినీ రంగ ప్రవేశానికి బలమైన పునాదేసిందీ 'మాలపిల్ల'.

మద్రాసులో మోషన్ పిక్చర్స్ ప్రొడ్యూసర్స్ కంబైన్స్ స్టూడియోలో ఈ చిత్రం షూటింగ్ జరిగింది. 40 కాల్షీట్లతో చిత్రనిర్మాణం పూర్తయింది. అప్పట్లో చిత్ర నిర్మాణానికి లక్ష రూపాయలు ఖర్చయ్యేది. కానీ రామబ్రహ్మం క్వాలిటీ విషయంలో ఏ మాత్రమూ రాజీపడక పోవడంతో ఓ పదివేలు అదనంగా ఖర్చయింది.

శ్రోత్రీయ బ్రాహ్మణులకు
"మాలపిల్ల"
ఉచితపాసులు

ఇలా రామబ్రహ్మం హరిజన సమస్యమీద 'మాలపిల్ల' చిత్రాన్ని ఉన్నత ప్రమాణాలతో ప్రయోజనాత్మకంగానూ, ప్రబోధయుతంగానే కాక ప్రమోదభరితంగా రూపొందించారు.

అస్పృశ్యత మీదా, సనాతన ఛాందసాల మీద వర్ణవిభేదాల మీద 'మాలపిల్ల'లో విరుచుకు పడ్డారాయన. మాలలు మాత్రం మనుజులు కారా? అంటూ ప్రబోధించి, హరిజనోద్ధరణ, హరిజనులకు దేవాలయ ప్రవేశాలు సాగించాలని ఉద్బోధించారు. ఈ సినిమాను ప్రేక్షకులాదరిస్తారా లేదా అని వీసమెత్తుకూడా ఆయనాలోచించలేదు. ఆయనలా భయపడుతుంటే ఇలాంటి గొప్ప సినిమాను తెలుగు ప్రజలు కోల్పోయేవారేమో.

భారత దేశంలో ప్రప్రథమంగా హరిజనులకు తమ సంస్థానంలో ఉన్న దేవాలయ ద్వారాలను తెరచిన తిరువనంతపురం మహారాజాను రామబ్రహ్మం ఈ చిత్రంలో అభినందించారు. సామాజిక చైతన్యాన్ని ఆశించిన 'మాలపిల్ల' చిత్రాన్ని దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారికి అంకితమిచ్చారు. పంతులు గారంటే రామబ్రహ్మానికి ఎనలేని గౌరవం. అందుకే ఆయన మరణించాక 'కడపటియాత్ర' పేరుతో అంతిమయాత్రను చిత్రీకరించి, 'మాలపిల్ల' చిత్రంతో కలిపి విడుదల చేశారు. 'మాలపిల్ల చిత్రం ఒకేసారి 12 కేంద్రాలలో 25 సెప్టెంబర్ 1938న విడుదలైంది. ఇన్ని కేంద్రాలలో ఒక సినిమా విడుదల కావడమూ అప్పట్లో రికార్డు.

తెరవెనుక

బ్యానర్	- సారథి స్టూడియోస్
కథ, సంభాషణలు	- గుడిపాటి వెంకటాచలం
హాస్య సంభాషణలు	- విశ్వనాథ కవిరాజు
స్క్రీన్‌ప్లే	- తాపీ ధర్మారావు నాయుడు
సంగీతం	- భీమవరపు నరసింహారావు
పాటలు	- బసవరాజు అప్పారావు, తాపీ ధర్మారావు నాయుడు
కెమెరా	- శైలేన్ బోస్
కళా దర్శకత్వం	- ఎస్.వి. రామారావు
దర్శకత్వం	- గూడవల్లి రామబ్రహ్మం

తెరపై

సుందరరామశాస్త్రి	- డా॥ గోవిందరాజుల సుబ్బారావు
చంపలత (మాలపిల్ల)	- కాంచనమాల
అనసూయ	- సుందరమ్మ
చౌదరయ్య	- సూరిబాబు
నాగరాజు	- గాలి వెంకటేశ్వరరావు
మల్లికార్జున శర్మ	- వల్లంపాటి వెంకటసుబ్బయ్య
మునియ్య	- రాఘవన్
రాధాబాయమ్మ	- హేమలతాదేవి
చంపలత తల్లి	- గంగారత్నం

మరియు టేకు అనసూయ, పూవుల అనసూయ, భానుమతి, పూవుల సత్యప్రకాశం, నరసింహమూర్తి, శేషయ్య, బసవయ్య చౌదరి, సుబ్బరాజు, రామారావు, సత్యనారాయణ, పుల్లయ్య, జనార్ధనమ్, తిరువెంగళమ్ నాయుడు, వల్లభనేని, సీతారామాంజనేయులు, పాలోచనరావు.



రాట్... చూడకూడదు...

బెజవాడలోని సనాతనవాదులంతా 'మాలపిల్ల' చిత్రాన్ని చూడకూడదని సభ ఏర్పాటు చేసి వారు ఒక తీర్మానం ఏర్పాటు చేశారు. ఇది తెలిసి "శ్రోత్రీయ బ్రాహ్మణులందరికీ 'మాలపిల్ల' సినిమా చూడడానికి ఉచిత పాసులు ఇవ్వబడును" రామబ్రహ్మం. అని కరపత్రాలు వేయించి పంచారట. కొందరు ఛాందస బ్రాహ్మణులైతే సినిమా చూసిన తర్వాత ఇళ్లకు వెళ్లి ప్రాయశ్చిత్తంగా స్నానాలు చేసేవారట. ఈ చిత్రాన్ని నిషేధించాలని చాలామంది సనాతనులు విపరీతంగా ప్రయత్నించినా, జాతీయవాదులు కూడదని పట్టుబట్టారు.

'మాలపిల్ల' తెలుగు జిల్లాల్లోనేగాక, దక్షిణాదినున్న అన్ని భాషా ప్రాంతాల్లోనూ ఘన విజయం సాధించింది. అలాగే ఇతర నిర్మాతల దృష్టిని సాంఘిక చిత్రాలవైపు మళ్లించింది. "మాలపిల్ల' చిత్రకథలో భూ సంస్కరణ, సామాజిక సమానత్వం, భూస్వామ్య వ్యవస్థ మీద తిరుగుబాటు మాత్రమేగాక, అంటరానితనం నిర్మూలన గురించి కూడా వివరంగా ఉంది. ఆనాటి ప్రేక్షకులు ఈ చిత్రాన్ని హృదయపూర్వకంగా ఆహ్వానించి, నూతనశకానికి నాంది పలికారు. ✤

వచ్చే వారం నూతనప్రసాద్ చెప్పిన సినిమా కబుర్లు...

పదకొండు తేడాలేవి?



జత చేయండి

నేస్తాలూ... పక్కన కొన్ని ప్రాణులు, కొన్ని తినుబండారాలు వున్నాయి. ఈ పాటికి మీరు చూసేసే వుంటారు. అసలు విషయం ఏంటంటే... Aలో వున్న వారు Bలో వున్నవాటిని తింటారు. కాకపోతే ఎవరు దేన్ని తింటారో మీరే కనిపెట్టి జతచేయాలి. మరి ఆలస్యం ఎందుకర్రా!



28.8.05కు సరైన సమాధానం రాసినవారు

ఎం.కృష్ణప్రవీణ్, 5వ తరగతి, ఎం.సాయి సిద్ధార్థ, 3వ తరగతి, మదర్స్ హైస్కూల్, రాంనగర్, హైదరాబాద్. జి.బసవరాజ్, 10వ తరగతి, ధన్వాడ, మహబూబ్‌నగర్. ఎన్. స్రితారెడ్డి, రంగారెడ్డి. ఎల్.సురేంద్రనాయక్, 10వ తరగతి, శ్రీ వాణి విద్యాలయం, జనగామ. దాడి సాయికృష్ణయాదవ్, పెండ్యాల సాయికిరణ్, శ్రీ సరస్వతి శిశువిద్యాలయం, యాదవ్‌నగర్, అన్నారం. టి.నరేందర్‌గౌడ్, 10వ తరగతి, బొంతగట్టునాగారం, వరంగల్. బి.బన్ని, 1వ తరగతి, తార్నాక, హైదరాబాద్. బి.శేఖర్, 10వ తరగతి, జనగామ. ఎస్.శృతి, 8వ తరగతి, సెయింట్ గాబ్రిల్స్ పాఠశాల, కాజీపేట. డి.భాస్కర్, 9వ తరగతి, జనగామ. వి.యశ్వంత్, నెహ్రూ హై స్కూల్, అద్దంకి, ప్రకాశం. మోదు చైత్రిక, 5వ తరగతి, సెయింట్ జోసఫ్ ఇంగ్లీషు మీడియం స్కూలు, సింధియా, విశాఖ. కె.శ్రీతన్మయ, 3వ తరగతి, గుంటూరు. దుస్సా అక్షయ్‌కుమార్, 5వ తరగతి, జనగామ. యు.యు.బాబు నరేంద్ర ప్రసాద్, 8వ తరగతి, టి.కె.సృజన కుమారి, 9వ తరగతి, బి.రవి, 10వ తరగతి, యం.రమేష్, 10వ తరగతి, యు.యం.అనిల్, 10వ తరగతి, యం.అమ్రేష్, 10వ తరగతి, కె.విజయ్‌కుమార్, 10వ తరగతి, కె.మాలిక్‌భాష, 10వ తరగతి, యు.రాజశేఖర్, 10వ తరగతి, టి.యం.డి. నాసిక్, 10వ తరగతి, జి.నాగేష్, 10వ తరగతి, జి.సునందపవన్, 10వ తరగతి, యం.అనుదీప్, 10వ తరగతి, బి.శ్రీనివాసులు, 10వ తరగతి, కె.మజార్ హుస్సేన్, 10వ తరగతి, యం.తిమ్మప్ప, 10వ తరగతి, జి.విజయ్ ప్రకాశ్, 10వ తరగతి, బి.రవితేజ యాదవ్, 10వ తరగతి, యు.భీమలింగ, 10వ తరగతి, యు.ఈరన్న, 10వ తరగతి, ఆర్.రంజాన్, 10వ తరగతి, ఎం.షబ్బీర్ హుస్సేన్, 10వ తరగతి,శ్రీ వేణువిద్యాలయం, లక్ష్మీపేట, ఎమ్మిగనూరు. కె.చరిత, 6వ తరగతి, సెయింట్ పాయిస్ గరల్స్ టెన్త్ హైస్కూల్, రాంనగర్, హైదరాబాద్.

4.9.05 సమాధానం:
సర్వేపల్లి రాధాకృష్ణన్

వీరి వీరి గుమ్మడి పండు వీరి పేరేమి?

హలో! ఈ వారం వీరి వీరి గుమ్మడి పండులో వచ్చినవారెవరో తెలుసా అయితే వెంటనే కార్డు మీద రాసేసి పోస్ట్ చెయ్యండే. మా చిరునామా వీరి వీరి గుమ్మడి పండు, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1 అశోక్‌నగర్, హైదరాబాద్.

చిన్నారి చిత్రకారులు



ఎం.మోహిని రమణ, 5వ తరగతి,
రాహుల్ స్కూల్, చీరాల.

ఎ.ఉదయ్‌కుమార్, 6వ తరగతి,
విజయవాణి విద్యానికేతన్ స్కూల్,
వెలిమినేడు, నల్లగొండ.

బి.గణేష్, 9వ తరగతి,
జడ్‌పిహెచ్‌ఎస్, మూసాపేట్,
మహబూబ్‌నగర్.



డి.భాను, కె.అఖిల, ఆర్.హిమశ్రీ,
పి.ఆదిలక్ష్మి, ఎన్.ఆనంద్,
6వ తరగతి, రాహుల్ స్కూల్, చీరాల.

ఏ అక్షరం ఎక్కడుండాలి!



చిన్నారులూ... పైన ఓ త్రికోణం వుందికదా. దాన్ని కొన్ని భాగాలుగా విభజించి, పేర్లు పెట్టారుకూడా. అవునా. కింద చూడండి. పై త్రిభుజమే కనిపిస్తుంది. కాకపోతే ఒక్కటే తేడా. ఆ భాగాలు తారుమారుగా వున్నాయి. మీరు పై త్రిభుజాన్ని పరిశీలనగా చూసి ఏభాగం పేరు ఏదో కింది త్రిభుజంలో రాయాలి. మరి సిద్ధమేకదా.



చుక్కలు ఎన్ని?

హేయ్ బుజ్జాయిలూ! కింద ఒక చక్కటి బొమ్మ వుంది చూశారుగా. దాన్ని ఆర్టిస్టు అంకుల్ కేవలం మీకోసమే వేసి పంపించారు. చాలా బావుందికదూ. ఆకాశం. అందులో బోలెడన్ని నక్షత్రాలు, విమానం... చూడగానే 'వావ్' అనాలనిపిస్తోందికదూ. ఆ.. ఇక్కడే ఓ సమస్య వుంది. అదేంటంటే... ఈ బొమ్మలో కనిపించే నక్షత్రాలు మొత్తం ఎన్నో మీరు చెప్పాలి. చిటికెలో అయిపోవాలంటే. ముందు పెన్నో, పెన్సిలో తీసుకుని నక్షత్రాల దగ్గర అంకెలు వేసుకుంటూ వెళ్లండి. తెలిసిపోతుంది. మరి రెడీనా!

అట్టమీది కథ

ఎం. కోటేశ్వరరావు



కత్రినా... నీ పేరు విలయమా!

కత్రినా... కత్రినా.... ఈ పేరు వినగానే యావత్ అమెరికా వణికిపోతోంది. మన దేశంలోనూ జనం ఇలాంటి దిక్కులేని చావు చస్తారా అని ముక్కున వేలేసుకుంటోంది ఒక్క అధ్యక్షుడు జార్జి డబ్ల్యు బుష్ తప్ప. సరదాగా గడపాల్సిన సెలవును చెడగొట్టిందన్న చిరాకుతో మూడు రోజుల తరువాత టీవీలో కనపడి విచారం ప్రకటించారు. ఐదురోజుల తరువాత తీరిగ్గా బాధితుల పరామర్శకు వచ్చారు. అంతా అయిపోయాక అయ్యో ఇంత ఘోరం జరిగిందా అంటూ సానుభూతి ఒలక పోశారు. అమెరికాలోని మెక్సికో గల్ఫ్ ప్రాంతంలో ఇలాంటి విలయం ఎప్పుడైనా రావచ్చని ముందుగానే హెచ్చరించినా పట్టించుకోలేదు. పర్షియన్ గల్ఫ్‌లోని ఇరాక్‌పై యుద్ధానికి దిగితే అక్కడ అపార నష్టం జరుగుతుందన్నా వినలేదు. అక్కడంటే బహుళజాతి సంస్థలకు చమురు బావులు, కొల్లగొట్టిన ఇతర సంపదలను కట్టబెట్టేందుకు అనుకుందాం, మరి స్వదేశంలో జనాన్ని నిర్లక్ష్యం చేయటం ఎవరికోసం?

మన రాష్ట్రంలో 1977 నవంబరులో దివిసీమ ఉప్పెనలో కొట్టుకుపోయిన విషయం గుర్తుండే ఉంటుంది. అలాంటి ప్రకృతి విలయమే కత్రినా. అది భీకర తుపానుకు పెట్టిన పేరు. దివిసీమ ఉప్పెనలో ఎగిసిపడిన అలల తాకిడికి ఊళ్లకు ఊళ్లే మునిగిపోయాయి. వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. సరిగ్గా అలాంటిదే ఆగస్టు 29 ఉదయం అమెరికాలోని మిసిసిపి నది సముద్రంలో కలిసే చోట, న్యూ ఆర్లియన్స్, అలబామా ప్రాంతాలలో సంభవించింది.

నీళ్లు ఆర్నెల్లు, బురద మూణ్ణెల్లు

దివిసీమ ఉప్పెనలో వచ్చిన నీరు వెంటనే వెనక్కు వెళ్లిపోయింది. కత్రినా తుపాను నీటిని ముంచెత్తిన ప్రాంతాల నుండి తొలగించాలంటే ఆరునెలలు పడుతుందని, తరువాత బురదను తొలగించటానికి మరో మూడునెలలు పడుతుందని అమెరికా ఫెడరల్ (కేంద్ర) అత్యవసర చర్యల ఏజన్సీ డైరెక్టర్ డాన్ క్రెయిగ్ చెబుతున్నారు. అయితే న్యూ ఆర్లియన్స్ రాష్ట్ర అధికారులు మాత్రం ఒక నెలకు పైగా పడుతుందని అంటున్నారు. ఏది ఏమైనా సమస్య తీవ్రతను ఇది వెల్లడిస్తోంది. వారం రోజుల తరువాత కూడా ఇరవై అడుగుల నీటిలో ఇళ్లు మునిగి ఉన్నాయి. బతికి ఉన్నవారు లేదా మరణించిన వారికోసం పడవలు, నీటిలో కూడా ప్రయాణించే వాహనాలతో సహాయక సిబ్బంది



గాలింపు చేపట్టింది. ఆ క్రమంలో అనేక ఇళ్ల కిటికీలు, దర్వాజాలను పగలగొట్టి లోపలికి వెళ్లి చూడాల్సి వస్తోంది. ఇలాంటి నగరం నుండి ముందు బయటపడి బతికుంటే బలుసాకు తినొచ్చన్నట్లు బతుకున్న వారు విమానాలు, బస్సులలో ఎక్కుతున్నారు. ఎక్కిన వారు ఎక్కడికి వెళుతున్నారో కూడా తెలియని స్థితిలో ఉన్నారంటే ఆశ్చర్యం లేదు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవటమే దీనికి కారణం. మృతుల సంఖ్య పదివేల వరకు ఉండవచ్చని అంచనా వేయటమే తప్ప ఈ వ్యాసం రాసే సమయానికి కూడా కచ్చితంగా తెలియని దారుణ పరిస్థితి ప్రపంచ అగ్రరాజ్యంలో నెలకొంది.

ఎవరు బాధ్యులు?

ఇలాంటి దయనీయ స్థితి ఏర్పడటానికి ఎవరు బాధ్యులు? ఆసియాలో సంభవించిన సునామీ గురించి తమవారిని ముందుగానే హెచ్చరించిన అమెరికన్‌లు తమదాకా వచ్చే సరికి ఏం చేస్తున్నారు? ప్రపంచంలో ఏ మారుమూల ఏం జరుగుతుందో క్షణక్షణానికి తెలుసుకోగల పరిజ్ఞానం పనికిరాకుండా పోయిందా? మనిషి చొరబడటానికి కూడా వీలులేని ప్రాంతాలకు నిమిషాలు, గంటల వ్యవధిలో సైన్యాన్ని తరలించగలుగుతున్న యంత్రాంగం తమ పౌరుల రక్షణకు రోజుల తరబడి ఎందుకు కదలలేదు? ఇలాంటి ప్రశ్నలు బుష్ యంత్రాంగాన్ని 'కత్రినా' నీటి మాదిరి చుట్టుముట్టాయి. మన రాష్ట్రంలో కృష్ణా, గుంటూరు,

ప్రకాశం, నెల్లూరు మాదిరి తుపానులు సముద్రం నుంచి తీరాన్ని దాటే ప్రాంతాలు ప్రతి దేశానికి ఉంటాయి. సముద్రమట్టానికి సమంగా లేదా లోతట్టుగా ఉండే ప్రాంతాలలో ఇలాంటి ప్రమాదాలు ఎప్పుడూ పొంచి ఉంటాయి. అందువలన అక్కడి యంత్రాంగానికి ఎప్పుడేం చేయాలో స్పష్టంగా తెలిసే ఉండాలి, అందుకు సన్నద్ధంగానూ ఉండాలి. అలాంటిదే అమెరికాలో న్యూ ఆర్లియన్స్ ప్రాంతం అక్కడ ఉన్న భౌతిక పరిస్థితులు, తరచూ తుపానులు రావటం, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం గురించి ఎప్పటికప్పుడు హెచ్చరికలు వెలువడుతూనే ఉన్నాయి. హోస్టన్ క్రానికల్ అనే పత్రికలో 2001 డిసెంబరు ఒకటిన ఎరిక్ బెర్గర్ రాసిన వ్యాసంలో ప్రమాదాన్ని ఎలా హెచ్చరించారో చూడండి.' నగరాన్ని ఖాళీ చేయించాల్సి వస్తే తగినన్ని మార్గాలు లేని కారణంగా రెండున్నరలక్షల మంది లేదా అంతకు ఎక్కువగా మిగిలిపోతారు. వారిలో పదోవంతు మృత్యువాత పడతారు. నగరం 20 అడుగుల నీటిలో మునిగిపోతుంది. వేలాది మంది నగరవాసులు హోస్టన్ నగరానికి నిర్వాసితులుగా వెళ్లాల్సి ఉంటుంది.' అంతేనా... సివిల్ ఇంజనీరింగ్ పత్రిక 2003 జూన్ సంచికలో గ్రెగ్ బ్రౌవర్ 'ముంచుకొస్తున్న తుపాను ' పేరుతో రాసిన వ్యాసంలో ఇలా పేర్కొన్నారు.' మూడవ తరగతి తుపాను నీటిని తట్టుకోగలిగిన రక్షణ ఏర్పాట్లు మాత్రమే నగరంలో ఉన్నాయి. అదే తీవ్రమైనా నాలుగు, ఐదు తరగతుల తుపానులు వచ్చినా నగరం 20 అడుగుల నీటిలో మునిగిపోతుంది. నీరు పోయే అవకాశం లేదు.' అని పేర్కొన్నారు. ఇలాంటి ప్రాంతాలలోని యంత్రాంగం ఎలా ఉండాలో లూసియానా విశ్వవిద్యాలయ ఓషనోగ్రాఫర్ జోసెఫ్ సుహోదయ రాసిన వ్యాసంలో' అమెరికన్

రెడ్‌క్రాస్ సొసైటీ వేసిన అంచనా ప్రకారం 25 వేల నుంచి లక్షమంది వరకు మరణించే ప్రమాదం ఉంది. గతేడాది అక్టోబర్ 11న పాల్ నుబ్బమ్ రాసిన ఒక వ్యాసంలో తీవ్రమైన తుపాను వస్తే '25 వేల మందికి పైగా మరణించే ప్రమాదం ఉందని అత్యవసర పరిస్థితి అధికారులు అంచనా వేశారు. అది అమెరికా చరిత్రలోనే అత్యంత విషాద సంఘటన అవుతుంది. అది ఏక్షణంలో అయినా జరగవచ్చు. ఆ రాత్రి లక్షమందిని సురక్షిత ప్రాంతాలకు చేర్చే అవకాశం ఉండదని అత్యవసర సహాయ సంస్థ డైరెక్టర్ టెరీ సి టులర్ చెప్పారని' పేర్కొన్నారు. సరిగ్గా అలానే జరిగిందంటే నమ్మశక్యంగా లేదు కదూ !

సైలెన్స్... జార్జి డబ్ల్యు బుష్ హాజర్ హో....

ఎన్నోవిధాలుగా నిరంతరం హెచ్చరిస్తున్నా పెడచెవిన పెట్టిన నేరానికి బుష్‌ను అంతర్జాతీయ నేరాల న్యాయస్థానంలో విచారించాల్సి ఉంటుంది. 'కత్రినా' వంటి తుపానులు వచ్చినపుడు నగరాన్ని రక్షించాలంటే రెండున్నర బిలియన్ డాలర్ల వ్యయం అవుతుందని ఇంజనీర్లు అంచనా వేశారు. ఇరాక్‌పై దురాక్రమణకు రెండువందల బిలియన్ డాలర్ల నిధులు, లక్షలాది మంది సైన్యాన్ని తరలించేందుకు బుష్ చూపిన శ్రద్ధ రెండున్నర బిలియన్లు కేటాయించేందుకు లేకపోగా వచ్చే ఏడాది తుపాను అత్యవసర చర్యలకు రూపొందించిన బడ్జెట్‌లో న్యూ ఆర్లియన్స్ ప్రాంతానికి 72 మిలియన్ డాలర్ల కోత విధించారు. తమకు 35 మిలియన్



డాలర్లు ఇస్తే వరద నీటిని నివారించే కట్ట దాలతో పాటు తోడివేసే ఏర్పాట్లు చేసుకుంటామని ఈ ఏడాది జూన్‌లో అధికారులు మొరపెట్టుకున్నా వినలేదు. రెండున్నర బిలియన్ డాలర్లు ఇవ్వలేని బుష్, ఆయన యంత్రాంగం ఇప్పుడు నూటయాభై బిలియన్ డాలర్ల నష్టం జరిగిందని గుండెలు బాదుకుంటోంది. బుష్ నేరం ఇంతటితో అయిపోలేదు. లూసియానా, మిసిసిపి ప్రాంతాలలో తుపానులు వచ్చినపుడు సహాయ చర్యలకు ఏర్పాటు చేసిన నేషనల్ గార్డులలో మూడోవంతు మంది అంటే ఆరువేల మందిని ఇరాక్ యుద్ధానికి తరలించారు. అంతేకాదు తమ సహాయ పరికరాలు అంటే నీటిలో ప్రయాణించే వాహనాలు, జనరేటర్లు, ఇంధనం నింపే వాహనాలు, వేగంగా ప్రయాణించే పడవలు తదితరాలలో అత్యధికభాగం కూడా ఇరాక్‌లో దాడులకు తరలించారని నేషనల్ గార్డుల అధికారులు ఫిర్యాదు చేశారు.

లూటీల నివారణకా బుష్ ప్రాధాన్యత?

బుష్ మహాశయుడు మూడురోజుల తరువాత టీవీలో కనిపించాడని చెప్పుకున్నాం కదా! ప్రపంచమంతా చూస్తుండగా చేసిన ప్రసంగంలో ముందు లూటీలను నివారించి నగరాన్ని మామూలు స్థితికి తీసుకురండన్నది తొలిపలుకుల సారం. తుపానుకు ముందు నగరం ఉన్న పూర్వస్థితిని తెచ్చేందుకు అవసరమైన పెట్టుబడులు పెట్టండి. చివరగా బతికి ఉన్నవారిని ఖాళీ చేయించమని చెప్పారంటే బుష్ ప్రాధాన్యతలేమిటో స్పష్టం అవుతోంది. మీడియాకు జనం బాధలు కనిపించలేదు. లూటీలు మాత్రమే కనిపించాయి. ఇరవై అడుగుల నీటిలో నగరం మునిగి పోయింది. కట్టుబట్టలతో జనం ఇళ్లు వదలి పెట్టారు. నాలుగురోజుల పాటు నీళ్లలో తడిచినా రక్షించిన వారు లేరు. బురద, ఇతర మురికి నీటిలో సహజీవనం. మార్చుకోను దుస్తులు





లేవు. తింటానికి తిండిలేదు, తాగటానికి నీరు లేదు. వృద్ధులు, పిల్లలు అల్లాడి పోతున్నారు. కనుచూపు మేరలో ప్రభుత్వ సహాయం లేదు. అసలేం జరుగుతుందో సమాచారం లేదు. ఇలాంటి స్థితిలో ఎవరైనా ఏం చేస్తారు? దుకాణం కనిపిస్తే వగలగొట్టి అవసరమైన వాటిని తీసుకుంటారు. దాన్ని లూటీ అంటారో, అవసరాన్ని తీర్చుకోవటం అంటారో ఆలోచించే స్థితిలో ఉండరు. ఇలాంటి వాటినే మీడియా లూటీలుగా చిత్రించింది. అదీ నల్లవారే ఎక్కువగా పాల్పడినట్లు చిత్రించింది. అక్కడ బాధితులంతా ఎవరు? నల్లవారే కదా? సామాన్య జనం కొంపాగోడు పోయి తలదాచుకొనేందుకు వస్తే కొందరు దుండగులు అత్యాచారానికి కూడా పాల్పడ్డారు. అందిన సహాయాన్ని దౌర్జన్యంగా లాక్కున్నవారున్నారు. మాదక ద్రవ్యాలకు అలవాడు పడినవారున్నారు. వారు కూడా కొన్ని చోట్ల లూటీలకు పాల్పడి తమకు అవసరమైన వాటిని తీసుకున్నారు. ఇలాంటి వాటిని చూపి బాధితులను లూటీదార్లుగా మీడియా చిత్రించిన తీరు గర్హనీయం. ఒకవైపు జనం బతుకు జీవుడా అని ఉంటే మరోవైపు వారికి సహాయం పేరుతో ధనికులు మాత్రమే చెల్లించే ఎస్టేట్ పన్నును రద్దు చేయాలని బుష్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మొత్తం లక్ష కోట్ల డాలర్లంటే అశ్చర్య పోవద్దు !!

జాత్యహంకారం, వివక్ష కూడా కత్రినాకు తోడయ్యాయా?

న్యూ ఆర్లియన్స్ ప్రాంతం జనాభా నాలుగున్నరలక్షలు. వారిలో నలుగురిలో ఒకరు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. జనాభాలో 70 శాతం మంది నల్లవారు. మిగిలిన తెల్లవారిలో పదిమందిలో ఒకరు దారిద్ర్యరేఖ జాబితాలో ఉన్నారు. ఇప్పుడు దెబ్బతిన్నవారిలో పేదలే ఎక్కువ మంది. ఎందుకంటే వారికి ఆరోగ్యబీమా చేయించుకొనే స్తోమతే ఉండదు. అలాంటిది ఆస్తుల బీమా గురించి ఊహించలేం. తుపానులొచ్చినా, వరదలొచ్చినా తమకున్నవాటిని రక్షించుకొనేందుకు వారు కదలటానికి ఇచ్చగించరు. కత్రినా విలయం హెచ్చరిక విని ధనవంతులందరూ తమ వాహనాలలో నగరం విడిచి వెళ్లారు. మిగిలిందెవరంటే వాహనాలు లేనివారు, ఎక్కడికెళ్లాలో తెలియని నిర్భాగ్యులు. అనేక మంది ఆ ప్రాంతం తప్ప మరోచోటు తెలియని వారున్నారంటే ఆశ్చర్యపడవద్దు.

ఎలా వచ్చింది, ఏం జరిగింది?

ఆగస్టు23: బహామాస్ ప్రాంతంలోని సముద్రంపై అల్పపీడనం ఏర్పడింది.

ఆగస్టు26: ఇది తీవ్రమైన తుపానుగా మారి ఫ్లోరిడా, మెక్సికో గల్ఫ్ మీదుగా ప్రయాణిస్తుందని జాతీయ తుపాను కేంద్రం హెచ్చరించింది.

ఆగస్టు28: రాత్రి ఒంటి గంటకు గంటకు 145 మైళ్ల వేగంతో నాలుగవ తరగతి తుపానుగా మారింది. అదే రోజు ఉదయం 6.30కు ఐదవ తరగతి తుపానుగా మరింత భీకరంగా మారింది. మిసిసిపీకి 250 మైళ్ల దూరంలో కేంద్రీకృతం అయింది. ఉదయం 9.30కు నగరాన్ని ఖాళీ చేయించాలని న్యూఆర్లియన్స్ మేయర్ ప్రకటన.

ఆగస్టు29: ఉదయం 6.30కు కత్రినా(తుపానుకు పెట్టిన పేరు) విలయం ప్రారంభం. నిర్వాసితులున్న న్యూ ఆర్లియన్స్ సూపర్ డోమ్‌లోకి 8.00 గంటలకు నీరు ప్రవేశం. పదిగంటలకు మిసిసిపిలోని పెరల్ నదీతీరంలో కత్రినా కేంద్రీకరణ. రాత్రి ఏడుగంటలకు మరింత బలపడిన కత్రినా. నాలుగు నుండి పది అంగుళాల వర్షపాతం నమోదు. పలుచోట్ల నుంచి మృతి వార్తలు.

ఆగస్టు30: కొనసాగిన వర్షాలు

ఆగస్టు31: ఆరుగంటలకు సహాయక చర్యలుగా పెట్రోలియం ఉత్పత్తులను విడుదల చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రకటన. మధ్యాహ్నం సెలవు నుంచి అధ్యక్ష భవనానికి వస్తున్నట్లు బుష్ ప్రకటన. వందలాది మంది మృతి చెందారని రాత్రి ఏడున్నరకు న్యూ ఆర్లియన్స్ మేయర్ ప్రకటన. బతికి ఉన్న వారికోసం వెతకటానికి బదులు లూటీల నివారణకు పూనుకోవాలని పోలీసులను ఆదేశించిన యంత్రాంగం.

సెప్టెంబరు1: కేంద్రం సహాయపడాలని మేయర్ వినతి

సెప్టెంబరు2: హ్యూస్టన్‌లో నిర్వాసితులకు స్థలం లేదని ప్రకటన, వచ్చిన బస్సులను టెక్సాస్‌కు మళ్లింపు. అదేరోజు రాత్రి 10.15కు బాధిత ప్రాంతానికి వచ్చిన అధ్యక్షుడు బుష్ తరువాత గంటకు సహాయసామగ్రితో సూపర్‌డోమ్‌కు వచ్చిన తొలి నేషనల్ గార్డ్ల ట్రక్‌లు.

సెప్టెంబరు3: సహాయ చర్యలకు 7000 గార్డులను పంపుతున్నట్లు బుష్ ప్రకటన.

సెప్టెంబరు5: మిసిసిపిని సందర్శించిన బుష్.

అన్ని సమయాలలో అందరూ ఇలాగే ఉన్నారా?

లేరంటే లేరు. గతేడాది సెప్టెంబరులో కత్రినా తీవ్రత ఉన్న ఐదవ తరగతి తుపాను క్యూబాలోని ఒక ప్రాంతాన్ని తాకింది. పదిహేనులక్షల మందిని ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇరవైవేల ఇండ్లు కూలిపోయాయి తప్ప ఒక్కరంటే ఒక్కరు కూడా మృత్యువాత పడలేదు. క్యూబా నాయకులు ఈ విధంగా వ్యవహరిస్తే బుష్ ఏంచేశాడు. కత్రినా విలయం కొనసాగుతున్న సమయంలో విహారకేంద్రంలో గోల్ఫ్ బంతులాడుతూ గడిపాడు. టీవీలో కనిపించటానికి మూడురోజులు పడితే బాధిత ప్రాంతాలకు రావటానికి ఐదురోజులు తీసుకున్నారు. క్యూబన్లు జనాన్ని సూపర్‌డోమ్ వంటి ప్రాంతాలలో పశువుల ఘాదిరి కుక్కలేదు. చక్కెర వ్యాధిగ్రస్తులకు అవసరమైన ఇన్సులిన్ కూడా పునరావాస కేంద్రాలలో సిద్ధంగా ఉంచారు. జనాన్నే కాదు పశుసంపదను కూడా మృత్యువాత పడకుండా రక్షించారు. క్యూబాను సహాయ చర్యల విషయంలో ఆదర్శంగా తీసుకోవాలని ఐక్యరాజ్యసమితి ప్రశంసించింది. వనరులు, సరకు సరంజామాలో అమెరికాతో పోల్చితే క్యూబా ఎక్కడుంటుంది? అమెరికా దాడుల నుంచి రక్షించుకోవటానికి క్యూబా ఎంత సిద్ధంగా ఉంటుందో జనాన్ని ప్రకృతి విలయాల నుంచి రక్షించటానికి కూడా అంతే జాగ్రత్తలు తీసుకుంటుంది. అదే అమెరికాకు ప్రపంచదేశాలపై దాడులకు తప్ప తన పౌరులను రక్షించే జవాబుదారీ తనం ఉండదని కత్రినా వెల్లడించింది. బుష్ తలచుకుంటే జరగదా? సమస్యే లేదు. గతేడాది నవంబరులో అధ్యక్ష ఎన్నికల సమయమది. ప్రత్యర్థి జాన్ కెరీ ప్రజాదరణలో ముందున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఫ్లోరిడాలో పెద్ద తుపాను వచ్చింది. బుష్ మూడుసార్లు పరామర్శించారు. బీమా కంపెనీలు నష్టాల మొత్తాన్ని క్షణాలలో అందజేయగా, ప్రభుత్వం పరిహారాన్ని తుపాను వేగంతో చెల్లించింది. ఫలితంగా బుష్ పలుకుబడి ఎంతో పెరిగింది. ఎన్నికలలో అక్రమాలకు పాల్పడినా ఫ్లోరిడా కిమ్మనలేదు. ఇప్పుడు ఎన్నికలు లేవు కదా ఇంక చెప్పేదేముంది ! ✤

పిల్లల్తో పెద్ద(ల) 'విషయం' ముచ్చటిద్దాం!

డాక్టర్ రమణ యశస్వి

మనరాను క్లిష్టంగా మారుతున్న కాలంతోపాటు తల్లిదండ్రుల పాత్ర కూడా క్లిష్టతరమవుతోంది. తల్లిదండ్రులు తమ పిల్లలకు లైంగిక విజ్ఞానం సమయానుకూలంగా అందించవలసిన అవసరం కనబడుతోంది. ఎంతకాదనుకున్నా ఇది అవసరమైన విషయం అయింది. ఎందుకంటే పిల్లల మీద లైంగిక దాడులు, సైబర్ పోర్నోగ్రఫీ, ఎయిడ్స్, కిశోర బాలికల గర్భధారణ, ఇవన్నీ సమాజం మీద దుష్ప్రభావాన్ని చూపుతున్న ప్రస్తుత తరుణంలో పిల్లలకు తల్లిదండ్రులే లైంగిక విజ్ఞానాన్ని అందించవలసిన పరిస్థితి ఏర్పడింది.

పిల్లల్లో అనుకరణ శక్తి, విషయాల పట్ల ఆసక్తి మెండుగా ఉంటుంది. ప్రతిదాన్ని గురించి తెలుసుకోవాలనే తపనతో ప్రశ్నల వర్షం కురిపిస్తూ ఉంటారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా తప్పించుకుంటూ ఉండగానే వారు టీనేజ్‌లోని ప్రవేశిస్తారు. ఇక ప్రశ్నలు అడగడం మానేస్తారు. ఈ వయస్సులో ఇక విడమర్చి మాట్లాడటానికి అవకాశం ఉండదు. కాబట్టి చిన్నతనంలో ఉండగానే వారి ప్రశ్నలకు విజ్ఞానం జోడించి సమాధానం ఇస్తే టీనేజ్ వచ్చే సరికి వారు ఇక ఈ బిగ్‌యస్ (సెక్స్) విషయంలో తప్పు చేయరు.

లైంగిక విజ్ఞానం నిజాలను అందిస్తుంది. ఇది విశ్వవ్యాప్తంగా ఒక లాగానే ఉంటుంది. లైంగిక విలువలు మాత్రం కుటుంబాన్ని బట్టి, సమాజాన్ని బట్టి, నాగరికతను బట్టి మారిపోతూ ఉంటాయి. తల్లిదండ్రులే పిల్లల్లో విలువలు పెంపొందించడానికి ముఖ్య కారకులు. ఇంకెవరి పాత్ర అయినా ఇందులో తల్లిదండ్రులకు సాటిరాదు.

లైంగిక విజ్ఞానం అంటే లైంగిక ప్రక్రియ గురించి మాత్రమే తెలిపే శాస్త్రం కాదని ముందుగా గుర్తించాలి. ఇది ఎంతో విశాలమైన దృక్పథంలో కూడిన విషయ జ్ఞానం. ఆడ, మగల మధ్య ఆకర్షణ, ప్రేమ, స్నేహం గురించి వివరిస్తుంది. పత్రికల్లో, మీడియాల్లో వచ్చే లైంగిక విజ్ఞానాన్ని విశ్లేషించి అర్థమయ్యేలా చేస్తుంది. అలాగే అవసరమైనప్పుడు లైంగిక ప్రలోభాలు, ప్రక్రియల గురించి సరైన నిర్ణయాలు తీసుకునేలా విజ్ఞానం అందిస్తుంది. సెక్స్ గురించి మాట్లాడటం వల్ల లైంగిక విషయాల పట్ల ఆసక్తి పెరిగి పిల్లలు చెడిపోవడం, జరగదని శాస్త్రవేత్తలు తేల్చి చెప్పారు.

ఏమి మాట్లాడాలి? ఎప్పుడు మాట్లాడాలి?

మూడేళ్ళలోపు వారికి శరీర అవయవాల పేర్లు, వాటి ప్రాముఖ్యత, 3–6 సంవత్సరాల పిల్లలకు: ఆడ, మగ తేడాలు, లైంగిక ఆకర్షణ, 6–9 సంవత్సరాల పిల్లలకు: పిల్లలు ఎలా పుడతారు, లైంగికంగా ప్రయోగాలు

9–12 సంవత్సరాల పిల్లలకు: కౌమార దశ (ప్యూబర్టీ) లైంగిక మార్పులు, లైంగిక అనుభూతులు, ఋతుక్రమం, స్వలింగ సంపర్కం,; వెట్ డ్రీమ్స్.

టీనేజర్స్: సురక్షిత లైంగిక క్రియ, సుఖ వ్యాధులు, ప్రిమారిటల్ సెక్స్, గర్భ నిరోధక పద్ధతులు, ఫోర్నోగ్రఫీ.

సరైన సమయం

లైంగిక విజ్ఞానం ఒక రోజులో ఇచ్చే లెక్చర్ పాఠం కాదు. అది బిడ్డ పుట్టినప్పటి నుంచి టీనేజ్ వరకూ సాగే పెద్ద పాఠం. తల్లిదండ్రులు ఈ లైంగిక పాఠాలు చెప్పడానికి కొన్ని అవకాశాలు వినియోగించుకొని వారికి అర్థమయ్యేలా సరళమైన భాషలో చెప్పాలి.

ఉదాహరణకు పక్కింట్లో 'గర్భిణీ స్త్రీని' ఒక అవకాశంగా తీసుకొని మీ పిల్లలకు, చిన్న బేబీలు ఎలా పుడతారు అని పాఠం చెప్పొచ్చు. టీవీలో శానిటరీ పేడ్స్ ప్రకటన మీ తొమ్మిదేళ్ళ పిల్లలకు ఋతుక్రమాన్ని గురించి చేప్పే అవకాశం ఇస్తుంది. అలాగే హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ప్రకటన మీ టీనేజ్ పిల్లలకు సురక్షిత సెక్స్ గురించి పాఠం చెప్పడానికి ఉపయోగపడుతుంది.

మూడంచెల విధానం

1. మొదటి మెట్టు: అసలు మీ పిల్లలకు లైంగిక విజ్ఞానం గురించి ఏమి తెలుసో తెలుసుకునే ప్రయత్నం చేయాలి., **2. రెండో మెట్టు:** వారికి లైంగికపరంగా కచ్చితమైన సమాచారాన్ని ఇస్తూ, వారికున్న అపోహలను తొలగించాలి., **3. మూడో మెట్టు:** మీ కుటుంబ విలువలు, పవిత్రత, శీలం, గౌరవం గురించి బోధించాలి.

ఉదాహరణకు మీ తొమ్మిదేళ్ళ పాప "మమ్మీ, అబ్బాయి, అమ్మాయి ముద్దు పెట్టుకుంటే పిల్లలు పుడతారా?' అని అమాయకంగా అడిగినప్పుడు మీరు 'ముద్దు పెట్టుకుంటే పిల్లలు పుట్టరు. వాళ్ళు పెళ్ళి చేసుకొని దగ్గరయితే పిల్లలు పుడతారు అని చెప్పాలి. దీని ద్వారా మీరు 'పెళ్ళయితే కానీ పిల్లలు పుట్టకూడదు' అనే సందేశాన్ని కూడా ఇచ్చారు. కాబట్టి వారి ప్రతి ప్రశ్నను అవకాశంగా తీసుకొని లైంగిక విజ్ఞానం, కుటుంబ విలువలు, సామాజిక కట్టుబాట్లు గురించి విసుగు పుట్టకుండా ఆసక్తికరంగా పాఠాలు చెప్తూ ఉండాలి.

మీ పిల్లలకు పంచ సందేశాలు

1. నీ శరీరం పూర్తిగా నీకు చెందింది., 2. దాన్ని తాకడానికి ఎవరైనా ప్రయత్నిస్తే 'నో' అని చెప్పే హక్కు నీకుంది., 3. అసౌకర్యం, అసభ్యకరం కలిగేలా ఎవరైనా ప్రవర్తిస్తే మీకు చెప్పమనండి., 4. నిన్ను ఎవరైనా బాధిస్తే అది నీ తప్పు కాదు. అవతలి వారిది తప్పు., 5. రక్షించబడటమనేది పిల్లలుగా మీ హక్కు.

లైంగిక హింస గురించి ముచ్చటించండి

చిన్నప్పటి నుంచే పిల్లలకు వారి ప్రయివేట్ భాగాలను ఎవరూ తాక కూడదు అనే పాఠం చెప్పాలి. చాలా కారణాల వల్ల ఇప్పటి పిల్లల్ని హాస్టళ్ళలోనో, వేరే చుట్టాల ఇళ్ళలోనో పెట్టి చదివించడం జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ 'బ్యాడ్‌టచ్' గురించి ముందే చెప్పి ఉంచడం మంచిది. వాళ్ళకు ఎవరైనా తమ ప్రయివేట్ భాగాలు తాకడానికి ప్రయత్నించినప్పుడు 'నో' అని గట్టిగా చెప్పగలిగే పాఠం చెప్పాలి. ఎవరైనా అలా చేస్తే వెంటనే తల్లిదండ్రులకు చెప్పేలా శిక్షణ ఇవ్వాలి. అవతలివారు అది సీక్రెట్‌గా ఉంచమన్నా, చెబితే కొడతామని బెదిరించినా అది కూడా తమకు తెలియజేసేలా తల్లిదండ్రులు పాఠం చెప్పాలి. ✣



కథ

బింగి సత్యనారాయణ

ప్రత్యక్షంగా చూసిన రియల్‌హీరో...
రెమ్యూనరేషన్‌కోసం నటించే
నటులువేరు.రియల్‌లైఫ్‌కి, రీల్‌లైఫ్‌కి చాలా తేడా ఉంది.
ఏం చేసి రియల్ హీరో అనిపించుకున్నాడు ?

రియల్ హీరో

హీరో..! ఆపదలో ఉన్నవారిని కాపాడుతూ ఉంటాడు. ఇంతలో...ఓ వందమంది అడ్డొస్తారు. వారినీ చిత్తుగా కొడుతుంటాడు....

థియేటర్‌లో వెనుకనుంచి విజిల్ వేయడం...ఎగిరి గంతులేయడం.... నిక్కరు జేబుల్లో నింపుకున్న పేపరు ముక్కలను ప్రొజెక్టర్ ఫోకస్‌లోకి విసిరేయడం... చిన్నతనంలో అదో గొప్ప అనుభూతి! తలుచుకుంటే ఇప్పటికీ నవ్వొస్తుంది.

ఊహతెలిసినప్పటి నుంచి నాకు సినిమాలంటే వల్లమాలిన అభిమానం. మా నాన్నగారు కొన్ని సినిమాల్లో జూనియర్ ఆర్టిస్ట్ గా వేషాలేసేవారు. ఆ సందర్భంలో ప్రముఖ హీరోలతో ఆయన తీయించుకున్న ఫోటోలు చూసిన ప్రతిసారీ.... నేనూ అలా వారి పక్కన నుంచోవాలని ఒక తీయని కోరిక. కానీ...అది తీరని కోరికగానే మిగిలిపోయింది. నా ఆశ ఆశగానే ఉండిపోయింది. కారణం! రంగున్నా, ఒడ్డూ, పొడుగూ మైనస్‌గా ఉండడం. గుడ్డిలో మెల్లలా టీవీ సీరియల్లో కో-డైరెక్టరుగా పనిచేసే అవకాశమొచ్చింది. నా ఈ ప్రస్థానంలో 'తెర' ముందూ, వెనకా ఉండే వ్యత్యాసం ప్రత్యక్షంగా చూసే 'భాగ్యం' కలిగింది. ఎవరెలా ఉన్నా... నేను మాత్రం తామరపై నీటి బిందువులా ఉండడంలో రాటుదేలిపోయాను.



సాయంత్రం నాలుగ్గంటలు... ఎడిటింగ్ రూం నుంచి బయటపడ్డాను. బుర్ర వేడెక్కిపోయింది. ఓ మంచి టీగానీ, కాఫీగానీ పడితేగానీ నర్ధ కోదనిపించింది. టీపాయింట్‌కెళ్లాను. ఓ కింగ్‌సైజు సిగరెట్టు కాల్చి, టీ తాగి బయటపడ్డాను. మార్గమధ్యంలో ఇంట్లోకి కావాల్సిన సరుకులు, పిల్లలకు స్వీట్లు, పండ్లు, మా ఆవిడకు అమితంగా ఇష్టమైన మల్లెదండ కొన్నాను. మళ్లీ మానసికానందానికి ఒక దమ్ముకొడితే బాగుండనిపించింది. ఊపిరితిత్తులనిండా మరోసారి దమ్ములాగుతూ చుట్టూ చూశాను. ఓ వైపు జనం గుమికూడి ఉన్నారు. ఏంటో తెలుసుకోవాలనే ఆతృతతో ముందుకు నడిచాను. లోపలికెళ్లలేనంతగా జనం గూడారు. అతికష్టమ్మీద వారిని నెట్టుకుంటూ లోనికెళ్లగలిగాను. ఎదురుగా ఉన్న దృశ్యాన్ని చూసి ఒక్కసారిగా నివ్వెరపోయాను.

ఓ పాతికేళ్లయువతి చింపిరిజుత్తుతో ఉంది. ఆమె సహజసిద్ధమైన మేనిఛ్ఛాయ ఎండతీవ్రతతో నల్లగా మారినట్టనిపిస్తోంది. ఆమె ముఖాన్ని తైలసంస్కారం లేని జట్టు ఆక్రమించుకుంది. ఆమె గుండెల మీద పమిట లేదు. ఆమె జాకెట్ చిరుగులతో అస్తవ్యస్తంగా ఉంది. నడుముకిందా దాదాపు అలాంటి దుస్తులే. నేలమీద కొన్ని విడిచిన గుడ్డపేలికలు.... ఆవిడ మొహం చూశాను. ఏంచేస్తోందో...ఎందుకు చేస్తోందో తెలియని వైనం. వెకిలినవ్వు. సాధారణంగా ఏ స్త్రీ అయినా తన మానానికే ఎక్కువ ప్రాముఖ్యతనిస్తుంది. అలాంటిదీవిడ...!? తనకు తెలిసిచేయటం లేదు తప్పుపట్టడానికి. ఆమె మానసిక పరిస్థితి బాగోలేదు కదా! కానీ తప్పుపట్టాల్సింది ఆమెను కాదు... కనురెప్పవాల్చకుండా చేసే ఈ జనాన్ని. ఆ యువతి ఎటువంటి పరిస్థితుల్లో అలామారిందో...తెలుసుకోవాల్సిన అవసరం ఎవరికీ లేదు. ఉండదు! ఉంటే ఇలా స్థాణువుల్లా నిలబడి, కళ్లుమరింతపెద్దవిగా చేసుకుని వీక్షిస్తారా!? ఆ అమ్మాయి తనచేత్తోనే నడుముకు చుట్టుకున్న మరో గుడ్డముక్కను... ఆమెనాపాలనున్నా...దగ్గరకెళితే ఎలా ప్రతిస్పందిస్తుందో అన్నభయంతో ధైర్యం చేయలేకపోయాను. చుట్టూ ఉన్న వారిలో ఏ ఒక్కరైనా ఆమెనాపే ప్రయత్నం చేస్తే బావుండుననిపించింది.

ఎవ్వరూ ముందుకు రాకపోగా వారి చూపుల్లో ఎన్నోఅర్థాలు... ఎన్నోభావాలు...చెప్పకనే చెబుతున్నాయి. వారికోణాలనావిష్కరిస్తే... ఆ పిచ్చిది తానునుకున్న పనిని త్వరగా కానిస్తే తనివితీరా చూసి వెళ్లిపోవచ్చని కొందరభిప్రాయం. అప్పటిదాకా అర్ధనగ్న సౌందర్యాన్ని ఆబగా చూస్తూ... అదే చాలనుకుని ఆత్మతృప్తిని పొందుతున్నారు మరికొందరు. నేనామె వేపు సూటిగా చూడలేకపోయాను.

ఆలోచనావిధానాన్ని బట్టి మనుషుల్లో కొందరు మేధావులుగానూ, మరికొందరు దొంగలుగానూ మారుతున్నారు. అలాగే ఇక్కడ వీక్షించేవారిలో ఏ ఒక్కరైనా భిన్నంగా ఆలోచిస్తే ఆ అమ్మాయిని రక్షించగలుగుతారు. దాన్ని నేనెందుకు చేయకూడదు!? ఏదో ఒకటి చేయాలి. అనుకుంటుండగానే 'జరగండి' అని వెనుకనుండి పెద్దగా అరుపు విన్పించింది. అటువేపుగా చేశాను. అడ్డగా ఉన్నవారందరినీ నెట్టుకుంటూ గబగబా వచ్చాడొకతను. ధైర్యంగా ఆ పిచ్చిదాని వైపుకెళుతున్నాడు. అతని భుజం మీద ఓ శాలువా ఉంది. దాన్నామెకు నిండుగా కప్పాడు. వచ్చినంత వేగంగా వెనుదిరిగాడు.

ఆ స్త్రీమూర్తి వెర్రిమొర్రిగా నవ్వుతూ ఆ శాలువానలాగే గట్టిగా ఒడిసిపట్టుకుంది. "హమ్మయ్య" అని రిలీఫ్‌గా ఊపిరిపీల్చుకున్నాను. చుట్టుతా ఉన్న జనం పలుచబడ్డారు. వెళుతున్నవారిలో కొందరికి తీవ్ర అసంతృప్తి, నిరాశ చోటుచేసుకున్నాయి. మరికొందరైతే ఆ వ్యక్తిపై పళ్లు నూరుతున్నారు. నేను తేరుకుని పిచ్చిదానికి శాలువా ఇచ్చి, ఆమె మానాభిమానాన్ని కాపాడిన వ్యక్తికోసం వెతుకుతున్నాను. దూరంగా కనిపించాడు. తన మానాన తాను వెళ్లిపోతున్నాడు. తక్షణం అతణ్ని కలవాలి. ఎందుకంటే నేను ప్రత్యక్షంగా చూసిన రియల్‌హీరో... నిజం చెప్పాలంటే రెమ్యూనరేషన్‌కోసం నటించే నటులువేరు.రియల్‌లైఫ్‌కి, రీల్‌లైఫ్‌కి చాలా తేడా ఉంది. అందుకే నా రియల్‌హీరోను కలుసుకుని, రెండు నిముషాలు మాట్లాడాలని అడుగుముందుకేశాను. ✤

పప్పెట్ ఇంటర్వ్యూ

సింధు

భూలోకమే...

బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులతో సంబంధంలేని చావు, పుట్టుక, పాలనా విధానాలేమిటో అర్థం చేసుకునే ప్రయత్నంలో భాగంగా వారం రోజులుగా యమధర్మరాజు బివిటివికి చెందిన ఆర్‌డిరాజు పేరుతో విలేకరిగా, చిత్రగుప్తుడు కెమెరామెన్‌గా భేతాళుడి వెంట తిరుగుతున్నారు. చివరకు వైఎస్ రాజశేఖరరెడ్డి, చంద్రబాబు నాయుడు ఇంటర్వ్యూలు సంపాదించారు. ఇంటర్వ్యూ చేసేటప్పుడు ఆయా నాయకులనావహించి నిజాలు చెప్పించేందుకు సిద్ధమై వైఎస్ గృహంలోకి ప్రవేశించారు.

రాజు : మీ పాలనలో రాష్ట్రం ఎలా ఉందంటారు?

వైఎస్ : గత పాలనా దుష్ప్రభావాల నుండి బయటపడి ఇప్పుడిప్పుడే పురోగమిస్తోంది... (మరో ప్రశ్న అడగబోతుండగానే) ఈ విషయంలో ప్రతిపక్షంలో ఉండగానూ, అధికారం చేపట్టాకా చాలా స్పష్టంగా చెబుతున్నాను. ప్రాజెక్టులు కట్టనందువల్ల వ్యవసాయ బావులు తవ్వి రైతులు అప్పులపాలయ్యారు. రుణం అందక ప్రయివేటు వడ్డీల బారిన పడ్డారు. గిట్టుబాటు ధరలేక దివాళా ఎత్తి రైతులు ఆత్మహత్యలబాట పట్టారు. నేతబట్టకు మార్కెట్ చూపక పోవడంతో చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. పనుల్లేక ఆకలి చావుల బారిన పడ్డారు. చదువుకున్నోళ్లు ఉద్యోగాల్లేక, చదువులేనోళ్లు పనుల్లేక పస్తులపాలయ్యారు. ఆకలి వారిని కబళించింది. ఇవన్నీ తట్టుకుని ఎవరైనా మిగిలితే రోగాలతో...

రాజు : ఇవన్నీ మీ పాలనలో కూడా...

వైఎస్ : ఉన్నాయంటావు. అదేనయ్యా మీతో చిక్కు తొమ్మిదేళ్ల పాటు ఆయన స్వర్ణాంధ్ర పేరిట శ్మశానాంధ్రను వదిలి వెళ్తే ఏడాదిన్నరలోపు నేనెలా ఇందిరమ్మ రాజ్యం తేగలనయ్యా!

రాజు : శ్మశానాంధ్ర కావడానికి కారణమేమంటారు?

వైఎస్ : ప్రపంచబ్యాంకు జీతగానిగా చేసిన పాలనే కదయ్యా!

రాజు : మీరూ అదే బాటలో...

వైఎస్ : మీ పత్రికలోళ్లు వాస్తవాలు చూడరా ఎమ్‌డి రాజూ. నేనప్పుడు పాదయాత్రలతో పల్లెల్లో, నగరాల్లో పర్యటిస్తే సిఎంనయ్యాకా పల్లెబాట, నగరబాట వీడనా. అదే ఆయన సిఎంగా హెలికాప్టర్ బాటలో ఉండి ప్రతిపక్ష నాయకునిగా రోడ్‌షోలకు దిగాడు. ప్రపంచబ్యాంకు జీతగానిగా వాళ్ళ ఆదేశాలు ఆయన పాటిస్తే నేను ఇందిరమ్మ జీతగానిగా వాళ్ళ సూచనలు స్వీకరిస్తున్నాను.

రాజు : ధన్యవాదాలు సార్! మొత్తం మీద మీ పాలన లేదనీ, బ్యాంకు విధానాలే ఈనాటి పాలననీ, అవే జనన మరణాలను నిర్దేశిస్తున్నాయని చక్కగా వివరించారు.

వైఎస్ : ఇదిగో, ఎమ్‌డి రాజా! మేం చెప్పిందే మీ పత్రికలోళ్ళు రాయాలి. భిన్నంగా రాశారో...

అప్పటికే బివిటివి బృందం వైఎస్ ఇంటి నుంచి అదృశ్యమై, అంతే తేలిగ్గా బాబు ఇంట్లోకి చేరి ఇంటర్వ్యూ ప్రారంభించింది.

రాజు : సార్! యేడాది దాటిన వైఎస్ పాలన...

బాబు : మేం ముందే చెప్పాం... మహా దరిద్రంగా ఉంది. నక్సల్స్ హింస, ఆర్టీసీ, మెడికోల సమ్మె హెచ్చరికలతో రాష్ట్రం రగిలిపోతుంటే 'రోమ్ నగరం తగులబడుతుంటే ఫిడేలు వాయించుకున్న నీరో చక్రవర్తిలా' ఆయన పల్లెబాట, నగరబాటల్లో ఊరేగడమేమిటని ప్రశ్నిస్తున్నాను.

రాజు : అదేంటి సార్! మీరు రేషన్ బియ్యం ధరలు పెంచి పేదల నోరుకొడితే తాను రేషన్ కార్డులిచ్చి ఆదుకుంటున్నానంటున్నారూ...

బాబు : ఆగాగు. అవి రేషన్ కార్డులా... మున్సిపల్ ఎలక్షన్ కార్డులు. అదికూడా అర్థం చేసుకోలేరా?

రాజు : మరి ప్రాజెక్టు నిర్మాణం కూడా మున్సిపల్ ఎన్నికల...

బాబు : మేం ముందే చెప్పాం.... అవన్నీ కాంగ్రెస్ కాంట్రాక్టర్ల... వాళ్ళ బాస్‌ల జేబులు నింపుకునేందుకు చేపట్టిన ప్రాజెక్టులనీ... ఇప్పటికీ అదే మాటకు కట్టుబడి ఉన్నానని మనవి చేసుకుంటున్నాను.

రాజు : మరి, కొందరికైనా రేషనొచ్చిందని ప్రజలు...

బాబు : అలాంటి అబద్ధాలే నమ్మొద్దంటున్నాం. సబ్సిడీల మొదలు రేషన్ కార్డుల వరకు ఎత్తేయాల్సిందేనని మాకు చెప్పిన ప్రపంచ బ్యాంకు వాళ్ళకూ అనుమతివ్వదనీ... ఆయనవన్నీ మోసపు మాటలేనని మనవి చేసుకుంటున్నాను.

రాజు : అర్థమైంది. ధన్యవాదాలు సార్. (అంటూనే అక్కడి నుంచి అదృశ్యమయ్యారు)

ఇంటర్వ్యూ పూర్తికాగానే యమధర్మరాజు, చిత్రగుప్తులతోపాటు భేతాళుడు పబ్లిక్ గార్డెన్‌కు చేరుకున్నారు. "ఇంతకూ ఏమర్థమైంది యమధర్మరాజా!" అని భేతాళుడు ప్రశ్నించాడు. "పాలనా విధానాలు నిర్ణయించేది ప్రపంచబ్యాంకు అనియూ, వాటినిక్కడ అమలు చేస్తోంది టిడిపి, కాంగ్రెస్‌లనియూ బాగా అర్థమైందయ్యా." తడుముకోకుండా యమధర్మరాజు సమాధానమిచ్చాడు. "అంతేకాదు యమధర్మరాజా! ఇతర రాష్ట్రాలకూ వెళ్ళితే ఎఐడిఎమ్‌కె, బిజెపి వంటి పార్టీలన్నీ ఈ బ్యాంకుమాట మీరకుండా అదే బాటలో ఉన్నాయనీ, కేంద్రంలో పరిస్థితీ అదేననీ తేటపడుతుంది రాజా!" ఈ మాటలతో భేతాళుడు దేశ రాజకీయ పరిస్థితినే సమీక్షించాడు. "నాకో సందేహం భేతాళా! అందరినీ ఇలా చంపుకు తినడానికి ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకులేమైనా రాక్షస సంతతికి చెందినవా?" యమధర్మరాజు ధర్మ సందేహాన్ని లేవనెత్తాడు. "అవి ప్రజల విషయంలో రాక్షసాది పిశాచగణాలే యమధర్మరాజా! అదే సమయంలో కాంట్రాక్టర్లు, కార్పొరేట్ సంస్థల అధిపతులూ, భూస్వామ్య పెట్టుబడిదారీ జనాల పాలిట కాసులరాల్చే అక్షయపాత్ర రాజా! ఆ స్వర్గసుఖాలు మీ లోకంలోనూ లేవంటే నమ్ము" అని భేతాళుడంటుండగానే "అవియునూ చూపించు భేతాళా" అని యమధర్మరాజు కోరాడు.

యమధర్మరాజును ఇక ఊరంతా తిప్పడం ఇష్టంలేని భేతాళుడు నగరంలోని స్వర్గ సుఖాలనుభవించే ప్రాంతాలను తన అరచేత చూపించడం ప్రారంభించాడు. బంజారాహిల్స్‌లో ఎసి గదులు చూడగానే "ఒహో! హిమ శ్రేణులను మించి చల్లదనాన్నొసగు యంత్రాలూ, అలనాటి మయుని కళాసృష్టిని మించిన అపురూప మందిరాలు" అంటుండగానే భారీ స్క్రీన్‌తో కనిపించే టీవీ దృశ్యాన్ని ముందుకు తేగానే "అయ్యారే! దేవలోకాన్ని మించిన అద్భుత దృశ్యాలు... ఏమా హావభావ ప్రదర్శనాక్షేత్రాలు" అని తన్మయత్వం చెందుతుండగానే డిస్కోథెక్‌లను ముందుకుతేగా "అమృతం మాదిరి గ్రోలుతున్న మధుర పానియాలూ, రంభ, ఊర్వశి తలదన్నే భామామణుల నృత్యాలూ..." అంటుండగానే అమీర్‌పేట విమానాశ్రయాన్ని భేతాళుడు అరచేత చూపించాడు. "భళారే! వీటి ముందు దేవతా వాహనాలు బలాదూర్" అంటుండగా అరచేతి ప్రదర్శనను భేతాళుడు అంతటితో ఆపేశాడు. "ప్రపంచ బ్యాంకు దత్త పుత్రుల స్వర్గసుఖాలకు ఇవికొన్ని నమూనాలే యమధర్మరాజా!" అనగానే... "అర్థమైంది భేతాళా! పాలనా విధానాలు మహా విష్ణువు చెంతలేవు. ప్రపంచ బ్యాంకు గుప్పెటున్నాయి. కర్మానుసారం స్వర్గ, నరక ప్రాప్తిని ప్రసాదించేది యమపురికాదు, సంపదానుసారం ప్రపంచ బ్యాంకు విధానాలే. మరీ పరిస్థితిని మార్చెదెలా! మళ్ళీ బ్రహ్మ, విష్ణు, మహేశ్వర స్వర్గధామాన్ని ఆవిష్కరించే..." అంటుండగానే

'ప్రపంచబ్యాంకు విధానాలను తిప్పికొట్టండి' 'భూమి, భుక్తి, ఉపాధి కోసం వివిధ రంగాల ప్రజలు కదలిరండి, కలిసిరండి' 'అదే తెలంగాణా వంటి వెనుక బాటు ప్రాంతాలకు పరిష్కారం' నినాదాలు దిక్కులు పిక్కటిల్లేలా పబ్లిక్ గార్డెన్‌ను సమీపించాయి. ఎర్ర జెండాల రెపరెపలు కళ్ళు మిరుమిట్లుగొలిపాయి. "అరుగో నేటి పాలకుల చట్టసభల మీదకు దూసుకెళ్తున్న జనం... ప్రాణాలకు తెగించి బ్యాంకు విధానాలపై పోరాడుతున్న వారే మీకు సమాధానం ..." అంటుండగానే నినాదాల మోత పెరిగింది.

✤

అదన్నమాట !

డాక్టర్ దేవరాజు మహారాజు

"చదువురాని నిరక్షరకుక్షులు మూఢనమ్మకాలలో మూలుగుతుంటారని ఒక అభిప్రాయం ఉంది. చదువుకున్న వారిలోనూ అనేక నమ్మకాలు విశ్వాసాలుగా ఉన్నాయి.సైన్స్‌లో పట్టభద్రులై, శాస్త్రవేత్తలైన వారు కూడా కొన్ని విశ్వాసాలు పాటించడం చూస్తున్నాం. మరి దానేమనాలి ?!

నమ్మకాలు నిజాలేనా..!?

ఆల్బర్ట్ ఐన్‌స్టీయిన్ మనందరికీ తెలిసిన ఓ మంచి శాస్త్రవేత్త. ఆయనేమన్నారంటే..."వైజ్ఞానిక పరిశోధనలు మూఢనమ్మకాల్ని తగ్గించాలి. ప్రజలు కారణాల్ని అన్వేషించుకునే దిశలో ఆలోచించగలగాలి. హేతువాదపు నేపథ్యంలో ఎదిగిన మేధో సంపత్తి, ఉన్నత ప్రమాణాలు గల వైజ్ఞానిక దృక్పథాన్ని కలిగించాలి !" అని.

"చదువురాని నిరక్షరకుక్షులు మూఢనమ్మకాలలో మూలుగుతుంటారని ఒక అభిప్రాయం ఉంది. మరి వారిని అలా తయారు చేసిన పండిత శిఖామణులైన అజ్ఞానుల మాటేమిటి ? చదువుకున్న వారిలోనూ అనేక నమ్మకాలు విశ్వాసాలుగా ఉన్నాయి. అందులోనూ సైన్స్‌లో పట్టభద్రులై, శాస్త్రవేత్తలైన వారు కూడా కొన్ని విశ్వాసాలు పాటించడం చూస్తున్నాం.

ఇక్కడ ఒక చిన్న ఉదాహరణ చెప్పుకుందాం. వరాహమిహురుని బృహత్ సంహిత (68.7)లో ఇలా ఉందని పరిశోధకులు చెబుతున్నారు. "పురుషుడి జననాంగం చిన్నదిగా ఉంటే పిల్లలు పుట్టరు. కానీ ధనవంతుడౌతాడు. పెద్దదిగా ఉంటే పేదవాడవుతాడు. ఎడమవైపు వంగి ఉంటే పిల్లలు పుట్టరు. డబ్బు ఉండదు. కుడివైపు వంగి వుంటే కొడుకులు పుడతారు."

ఈ విషయాన్ని మనమిక్కడ విశ్లేషించనక్కరలేదు. అన్ని పత్రికల్లో కావాల్సినంత లైంగిక విజ్ఞానం స్పెషలిస్టుల వల్ల తెలుసుకుంటున్న నేటి సగటు పాఠకులకు పై ప్రకటన ఎంత అర్థరహితమైందో విడమరచి చెప్పనక్కరలేదు.

అలాగే పిల్లి ఎదురు కాకూడదనడం
తుమ్మినపుడు బయలుదేర కూడదనడం
భర్త భయటకు వెళ్ళిన తరువాత భార్య తలంటు కోకూడదనడం
బల్లి ఒంటిపై పడకూడదనడం
ప్రొద్దునే ఎడమవైపు నుండి లేవకూడదనడం

భార్యకడుపుతో ఉంటే భర్త గడ్డం గించుకోకపోవడం వంటి నమ్మకాలు ఎన్నో... ఎన్నెన్నో...... రోజు చూస్తూనే ఉన్నాం.

హాస్యాస్పదమైన నమ్మకాలు భారతీయ సమాజంలో మాత్రమే కాదు, పాశ్చాత్య సమాజంలో కూడా ఉన్నాయి. వారికి నెం. 13 మంచిది కాదుట. అంటే 26, 52 వంటి రెండింతలుగా, మూడింతలుగా మంచివి కాకూడదు కదా ?

మనకు ఇక్కడ కాకి అరుస్తే చుట్టాలొస్తారనే మూఢనమ్మకం ఉంది. అక్కడ వారికి పాత్రలు తుడిచే గుడ్డ చేతిలోంచి జారి పడితే వస్తారట !

ఒక చిన్న పెట్టిలో మతగురువు తల వెంట్రుకలు కాని, అస్థిక కాని, ఉంచి పూజిస్తే మేలు జరుగుతుందని ప్రపంచవ్యాప్తంగా ఒక నమ్మకం ఉంది. ఈ విధంగా ఎన్నైనా చెప్పుకోవచ్చు.

మన దేశంలో ఒక మతం వారి ప్రంచాంగం ప్రకారం తిథి, వారం, నక్షత్రాలు బాగాలేనపుడే మరో మతం వారు దాన్నే పవిత్రమైన దినంగా భావించి పెళ్ళిళ్ళు చేసుకుంటూ ఉంటారు కదా ! ఇందులో ఏది ప్రామాణికం ? భారతీయ సమాజంలో ఇలాంటి వివాదాస్పదమైన అంశాలు ఎన్నో ఉన్నాయి.

పాశ్చాత్య దేశాల్లో మూఢనమ్మకాలు లేవని కాదు, మన దేశంలో శాస్త్రీయ పరిశోధనలు జరగడం లేదని కాదు. కానయితే- వాళ్ళు వాటిని అధిగమించి ప్రపంచ వైజ్ఞానిక ప్రగతికి కృషి చేసింది. చేస్తున్నది వారిలో ఘనంగా కనిపిస్తూ ఉంటే... మనం మన ఘనకీర్తిని చాటుకోవడం మాత్రమే ఘనంగా కనిపిస్తోంది. అదన్నమాట అసలు సంగతి ! ✤

నాన్నకో పరీక్ష

నాన్నా నీవు చీకట్లో రాయగలవా అన్నాడు కొడుకు. రాయగలను, అయినా ఏం రాయాలి అన్నాడు తండ్రి. ప్రోగ్రెస్ కార్డు మీద సంతకం అన్నాడు కొడుకు.

- సత్య

ఓ ఊరి కథ

కొన్ని ఊర్ల పేర్లు వింటే... అక్కడి ప్రదేశాలు చూస్తే వాటి వెనుక దాగున్న చరిత్రను తెలుసుకుందామా అన్న ఆసక్తి రేగుతుంది. ఆ చరిత్ర మన పురాణ గాథలను పోలి ఉంటుంది. దీనికి కారణం అక్కడి ప్రజలు తామెంతగానో విశ్వసిస్తున్న ఆ పురాణగాథలను తమ ప్రాంతానికి వర్తింపజేసుకోవడమే!.

హేమలత

కోటగిరి...ఓ విశేషం!

ఇప్పుడు మీరు తెలుసుకోబోతున్న ఊరు... అదేనండీ 'కోటగిరి' వెనుకా ఇలాంటి అంశమే ఉందనిపిస్తోంది. ఈ ఊరిపై ఇక్కడి ప్రజలు చెప్పుకుంటున్న విషయాలను ఒక క్రమంలో పెట్టుకుంటే....

అదో పెద్ద కీకారణ్యం. ఓ వ్యక్తి అటువైపే వెళుతున్నాడు. అతనికి సరైన దుస్తులు కూడా లేవు. కళ్లలో ఏదో కాంతి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. కొద్ది దూరం నడిచిన తరువాత అతనికి కనిపించిందో దావానలం. ఓ పాము దానిలో చిక్కుకుపోయింది. బయటికి రావడానికి విఫలప్రయత్నం చేస్తోంది. అతని హృదయం ద్రవించింది. దాన్నెలాగైనా కాపాడాలనుకున్నాడు. కానీ...ఎలా? ఒక్క క్షణమాలోచించాడు. మెరుపులా వచ్చిందో ఆలోచన. వెంటనే ఆ పాముని కాపాడాడు. అదెలా సాధ్యం అనుకుంటున్నారా? ఆయన అగ్నిస్తంభన విద్యను ప్రదర్శించారు. ఇంతకీ ఇతనెవరబ్బా? ఆయనే నలమహారాజు. ఆ పామే కర్కోటకం.

"రాజా! నువ్వు చేసిన ఉపకారానికి నేనో ప్రత్యుపకారం చేస్తాను. అది నీవెప్పటికీ మరిచిపోలేవు. దానికి నువ్వు ఒకటినుంచి పది వరకు అంకెలు లెక్కించాలి మరి" అంది.

నలుడు అంకెలు లెక్కిస్తున్నాడు. చివరి అంకె 'దశ' అని పూర్తిచేశాడు.

"రాజా! 'దశ' అంటే కాటువేయడమని అర్థం" అని చెప్తూ రెప్పపాటులో అన్నంతపనీ చేసేసింది.

మరుక్షణమే ఆ రాజు సుందర రూపం కాస్తా వికృతంగా మారిపోయింది.

అప్పుడా సర్పం ఏమందో తెలుసా? నేను నీకు చేస్తానన్న ప్రత్యుపకారమిదే అంది.

అమ్మో...! పాము దాని గుణాన్ని నిరూపించుకుంది. ఎప్పటికీ ఇలాంటి వాటిని రక్షించకూడదని నిర్ధారణకొచ్చేశారా? తొందరపడకండి. పూర్తిగా చదివితే మీ నిర్ణయాన్ని మార్చుకోవాల్సొస్తుందేమో.

తన రూపాన్ని చూసుకుని రాజు నిరుత్తరుడయ్యాడు.

"రాజా! నీ రూపాన్ని చూసుకుని దిగులుపడకు. నీ నిజరూపంలో ఈ ప్రాంతంలో తిరగడం ప్రమాదకరం. అందుకే ఇలా చేశాను" అని సెలవిచ్చిందిట.

అన్నట్టు ఈ కర్కోటకం ఇంకోమాట కూడా చెప్పింది. తనను తలుచుకున్నప్పుడు తిరిగి మామూలు రూపమొస్తుందని ఉపదేశాన్నిచ్చింది. పుట్టలోకి వెళ్లిపోయింది. ఆ పుట్ట ఎక్కడుందనుకున్నారు నరసింహస్వామి గుట్ట దగ్గర. దీన్నే నేడు 'నర్సిగుట్ట'గా పిలుస్తున్నారు. దీని సమీపంలో నేటికీ పెద్ద పుట్ట ఉండడం ఓ వింతగా ఇక్కడి ప్రజలు చెప్పుకుంటున్నారు.

ఈ పాము ఈ గుట్టనే అంటిపెట్టుకుని నివసిస్తుందని గ్రామస్తుల విశ్వాసం. అందుకే ఈ ప్రాంతానికి కర్కోటకం అన్న పేరొచ్చిందని వినికిడి. దీన్ని వాడుకలో 'కోటగిరి'గా మార్చుకున్నారు. ఇదే నిజామాబాద్ జిల్లా బోధన్ డివిజన్‌లోని మండలకేంద్రమైన కోటగిరి. నలమహారాజు మాయాదౌత్యంతో మోసపోయిన తరువాత ఈ ప్రాంతపు అడవుల్లోనే సంచరించినట్లు అక్కడి ప్రజలు చెప్పుకుంటారు. ఈ ప్రాంతంలో రెండు చెరువులున్నాయి. వీటిలో ఒకదాన్ని దమయంతి తటాకమని, నల చెరువుగా పిలిచేవారట! క్రమేణా నల చెరువు 'నల్ల చెరువు'గానూ, దమయంతి తటాకం 'దామర చెరువు'గానూ మారిపోయాయి. తామర పువ్వులెక్కువగా ఉండడం వల్ల ఈ చెరువుకు దామర చెరువని పేరొచ్చిందని, నలచెరువులోని నీరెప్పుడూ నల్లగా ఉండడం వల్ల దీనికాపేరొచ్చిందని ప్రజలు పలువిధాలుగా చెప్పుకుంటారు. ✤

అవీ... ఇవీ

ఎంతటి
ఆకాశ హర్మ్యాలైనా దాని
వేళ్ళు పునాది నేలలోనే...
శ్రమ కార్చిన చెమటే
దాని అసలు
సిమ్మెంట్...



వానొచ్చింది...

చిటపట చినుకుల సవ్వడితో
వానొచ్చింది !
గడిచిన బాల్యం జ్ఞాపకాలను
గుర్తుకు తెచ్చింది!
తొలకరి జల్లుతో చిత్తడైన పల్లె..
చిత్తడి నేలలోంచి గమ్మత్తైన మట్టివాసన
వర్షంలో తడుస్తూ కొట్టిన కేరింతలు
ఇంటి ముంగిట వేసిన కాగితప్పడవలు
చిట్టి నేస్తాలతో గెడ్డలో పట్టిన పరిగెలు
అమ్మానాన్నల చీవాట్లు...
అన్నీ...అన్నీ గుర్తొస్తున్నాయ్!
ఆలోచన్లు పాతికేళ్ల వెనక్కు పరుగులు
తీస్తున్నాయ్..
బాల్యం కేరింతల్లో నేను !
ఉరుకుల పరుగుల బతుకు పోరుకు దూరంగా
అమ్మానాన్న..అవుదూడ.. చిట్టినేస్తాలు..
నాదో చిన్ని ప్రపంచం !
తూనిగల కోసం పరుగులు
ఉసిరికాయల కోసం గొడవలు
ఎగరేసే గాలిపటాలు
ప్రతి క్షణం సంతోషాల జల్లే !
ఆనందాల హరివిల్లే!!
కాలం అక్కడే ఆగిపోతే బావుణ్ణు!
పసివాడిగా...
అనుభూతుల
దొంతర్లను
పేర్చుకుంటాను !

- డి.రవికుమార్

అనువాదానికి ఇంత ఖర్చా ?!

ఐరోపా యూనియన్ అంటే తెలిసే ఉంటుంది కదా. అమెరికా, జపాన్ దేశాల నుండి ఎదురయ్యే సవాళ్లను శక్తిలేని దేశాలు ఐరోపాను ఉమ్మడి ఎదుర్కొనే దేశంగా రూపొందించే క్రమంలో ఏర్పాటైంది. ఏటా 86.5 కోట్ల డాలర్ల ఖర్చుతో (దాదాపు నాలుగువేల కోట్ల రూపాయలకు సమానం) 20 అధికార భాషలను నిర్వహించుతున్నారు. పదిహేను లక్షల పేజీల సమాచారాన్ని తయారు చేస్తున్నారు. ఇందుకోసం రోజుకు రెండువేల మంది అనువాదకులు, 80 మంది దుబాసీలు అవసరం. వీరుగాక ఐరోపా పార్లమెంట్‌కు ఎన్నికైన వారికి సహాయంగా మరో 60మంది దుబాసీలు ఉంటారు. ఆంగ్లంలో కొన్ని పదాలు ఇతర భాషలలో లేకపోవటంతో ఒక్కొక్కసారి పెద్ద సమస్య ఏర్పడుతున్నది. ఈ ఏడాది అనువాద ఖర్చు 103 కోట్ల డాలర్లని అంచనా. ఆంగ్ల భాష ఐరోపాలో కూడా పూర్తిగా చెల్లుబాటు కాదని, ఎంత చిన్న దేశమైనా తమ మాతృభాషను ఫణంగా పెట్టటానికి అంగీకరించవని ఐరోపా యూనియన్ వెల్లడిస్తున్నది.

- ఎంకెఆర్

విజ్ఞాన వీచిక

ఎస్. వెంకట్రావు

పాములు నిజంగా పగపడతాయా?

పాముచుట్టూ ఏర్పరుచుకున్నన్ని నమ్మకాలు మరే జంతువు చుట్టూ ఏర్పరచుకోలేదు. అన్ని సమాజాల్లోనూ పాముల చుట్టూ అనేకరకాలైన అద్భుత కథలు ఉన్నాయి.

పాములు పగపట్టడం, కోడిగుడ్డు తినడం, పాలు తాగడం, నాదస్వరం ఊదుతుంటే ఆ సంగీతం వింటూ మైమరచి నాట్యం చేయడం, నాగమణి మనిషి శరీరంలోని విషాన్ని పీల్చివేయడం.....ఇలా పాముల చుట్టూ మనిషి ఏర్పరుచుకున్న అనేక నమ్మకాలు ఒట్టి నమ్మకాలే గాని అందులో వీసమెత్తు వాస్తవం లేదని సైన్సు చెబుతోంది. నిజానికి మానవుడు పాముచుట్టూ ఏర్పరుచుకున్నన్ని నమ్మకాలు మరే జంతువు చుట్టూ ఏర్పరచుకోలేదు. అన్ని సమాజాల్లోనూ పాముల చుట్టూ అనేకరకాలైన అద్భుత కథలు ఉన్నాయి. కాని భారతీయ సమాజంలో మాత్రం ప్రాచీన కాలం నుండి పాములను పూజించడం, వాటి చుట్టూ అనేక రకాల మహిమలు ఆపాదించడం జరుగుతూ వచ్చింది. కాని వీటి గురించి మనం ప్రతినిత్యం వినే చాలా విషయాలు అసలు వాస్తవాలు కాదంటే ఆశ్చర్యం వేస్తుంది. ఉదాహరణకు పాములు నాదస్వరం శబ్దానికి లయబద్ధంగా ఆడతాయని మనలో చాలా మంది నిజంగానే నమ్మేస్తుంటారు. కాని అసలు విషయమేమిటంటే పాములకు అస్సలు వినిపించదు. వాటికి చెవులు అభివృద్ధి కాలేదు. చెవుల్లో బాహ్య భాగం ఉండదు. కేవలం లోపలి చెవి మాత్రమే ఉంటుంది. అందువల్ల దానికి అస్సలు వినిపించదు. మరి పాములవాడు నాదస్వరం ఊదుతుంటే తాచుపాము తలాడించడం మనం చూస్తుంటేమే అదెలా జరుగుతుందని సందేహం రావడం కద్దు. నిజానికి పాము నాదస్వరం విని తలూపదు, నాదస్వరం కదలికలను బట్టి తలూపుతూ ఉంటుంది. పాముల వాడు నాదస్వరాన్ని అటూ ఇటూ ఊపుతూ ఉంటాడు. దాన్నుండి రక్షణ కోసంగాను పాము ఆందోళనతో ఆ పరికరానికి అనుగుణంగా ఊగుతుంది. నాదస్వరం పరికరానికీ, పాముకూ మధ్య ఒక నల్లని గుడ్డ పెట్టి చూడండి. నాదస్వరం పలుకుతున్నప్పటికీ పాము తలూపడం మానేస్తుంది. కారణం నాదస్వరం దానికి కనిపించదు కనుక.

పాము పగ పన్నెండేళ్ళ !?

పాము పగపడుతుందన్న విషయం కూడా వాస్తవం కాదు. నిజానికి అసలు పాము మెదడు చాలా చిన్నది. ఎంత చిన్నదంటే అది నిన్ను ఇప్పుడు చూసినా తరువాత క్షణంలో మరిచిపోతుంది. గుర్తుంచుకునే సామర్థ్యం దాని మెదడులో అస్సలు లేదు. జీవ పరిణామ క్రమంలో పాములు- సరీసృపాలు- అంటే బల్లుల జాతికి చెందిన జీవులు. సరీసృపాల మెదడు ఇతర పాలిచ్చే జీవుల మెదళ్లతో పోలిస్తే చాలా చిన్నది, ఎంతమాత్రం అభివృద్ధి చెందింది కాదు. నిజానికి ఒక సారి ఒక త్రోవలో వచ్చిన పాము తిరిగి అదే త్రోవలో తన 'గూటికి' చేరుకోగల జ్ఞాపక శక్తి కూడా దానికి లేదు. అటువంటిది మనిషిని గుర్తుంచుకుని, పగపట్టడం అనే సమస్యే ఉత్పన్నం కాదు. కాని మనలో మాత్రం పాములు పగపడతాయన్న భావం బలంగా నాటుకుపోయింది. బహుశా పాములచుట్టూ పురాణ కాలం నుండి అల్లుకుంటూ వస్తున్న కథలు, పాము యొక్క ఆహారం, దాని విషం మానవునికి హానిచేసే లక్షణం వగైరాల వల్ల మనుషుల్లో వాటిపట్ల ఇటువంటి అపోహలు ఏర్పడి ఉంటాయి. నిజానికి మనిషి ఎదురుగా వస్తున్న కదలికలను బట్టి స్పందిస్తుందే గాని శబ్దాన్ని వినలేదు. పాము తన చర్మం మాత్రం భూమిద్వారా పయనించే సూక్ష్మమైన శబ్దతరంగాలను పసిగట్టగలుగుతుంది. కనుకనే భూకంపాలు వచ్చేటప్పుడు ముందుగా పాములు పుట్టల్లోనుండి బయటకు వచ్చేస్తుంటాయి. కనుక పామును తరమాలంటే నాదస్వరం ఊదడం, కేకలు పెట్టడం, లేకపోతే వేడుకోవడం కాకుండా నేలమీద శబ్దం చేస్తే పనిజరుగుతుంది. మన రైతులు అనుభవంలో ఈ విషయం తెలుసుకున్నారు కనుకనే రాత్రిళ్లుగాని, పగలుగాని పొలాల్లో, పొదల్లో తిరుగుతున్నప్పుడు చేతికర్రతో నేలను కొడుతూ ముందుకు పోతుంటారు. పాములనుండి రక్షణకు ఈ ఉపాయం కొంతవరకు ఉపయోగకరమైనదే.



పాము పాలు తాగుతుంది, కోడిగుడ్డు తింటుంది అన్నది కూడా పూర్తిగా అపోహమాత్రమే. పాములు మాంసాహారులు. చిన్నచిన్న కీటకాలు నోటకరుచుకుని తింటాయి. పెద్దపాములైతే ఎలుకల్నీ, ఇతర జంతువుల్నీ పట్టుకు తింటాయి. కొండచిలువ పెద్ద జింకలు వంటి జంతువుల్ని కూడా చుట్టలా చుట్టి చంపి తినేస్తుంది. కాని పాము పాలు మాత్రం తాగదు. తాగలేదు కూడా. ఒక వేళ బలవంతంగా పాలుపడితే జీర్ణం కాక చచ్చిపోవచ్చుకూడా. నాగుల చవితి, నాగపంచమికి పాములవాళ్లు పాములచేత పాలుతాగించడం అప్పుడప్పుడు చూస్తుంటాం. వాళ్లు పట్టుకున్న పాములకు చాలా రోజులు నీళ్లు ఇవ్వకుండా మాడుస్తారు. దాంతో అవి అందరిముందు పాలుతాగుతాయి కాని వాటిని జీర్ణం చేసుకోలేవు. ఇక కోడిగుడ్డు పగలగొట్టుకుని తినడం అనేసమస్యే లేదు. కాని నాగుల చవితికి మన వాళ్లు భక్తి శ్రద్ధలతో పుట్టల్లో పాలుపోసి, గుడ్లు వేస్తూ ఉంటారు. పాలు నేలపాలవుతుంటాయి, గుడ్లన్నిటినీ పుట్టలు తవ్వి పట్టుకుపోయేవారు పట్టుకుపోతుంటారు.

అలాగే నాగుపాము కాటువేస్తే వెంటనే పాము కరిచిన చోట కొరికి, రక్తం పీల్చేయడం అనే చికిత్స మనకు సినిమాల్లో విపరీతంగా చూపిస్తుంటారు. నిజానికి అది చికిత్సకానేకాదు, పైగా అలాచేస్తే మనిషికి మరింత హాని జరుగుతుందంటారు వైద్యనిపుణులు. అలాగే నాగుపాము మణి పాము విషాన్ని పీల్చివేస్తుందన్నది కూడా మూఢనమ్మకమే. ఒక సారి రక్తంలోకి ఎక్కిన విషానికి విరుగుడు ఇచ్చి విష ప్రభావాన్ని తగ్గించడం చేయగలరుగాని విషాన్ని మళ్లీ వెనక్కువ తీసుకురావడం అనే సమస్యేలేదు. చాలా సందర్భాల్లో పాము కాటుకు నాటుమందు పనిచేసిందని కొందరు అనుభవంతో చెబుతారు. కాని నిజంగా విషం ఉన్న పాము కరిస్తే, విషం శరీరంలోకి ఎక్కితే నయం చేసే నాటుమందులేవీ లేవు. ఒక స్థాయిదాటితే విషం విరుగుడుకు ఇచ్చే యాంటీవీనం ఇంజక్షన్లు కూడా పనిచేయవు. అయితే తాము ఇచ్చిన మందు పనిచేసి పాము కరిచిన వ్యక్తి లేచి కూర్చున్నట్లు చెబుతారు. అయితే కరిచిన పాము విషం ఉన్నదో లేనిదో మనకు తెలియదు. ప్రపంచంలో సుమారు 3000 జాతుల పాములుంటే వాటిలో కేవలం 15 శాతం పాముజాతులు మాత్రమే విషం కలిగి ఉన్నాయి. మన దేశంలో విషం కలిగిన పాములు అయిదు జాతులు మాత్రమే ఉన్నాయి. మిగిలినవన్నీ విషం లేని పాములే. సముద్రంలో నివసించే పాములకు విషం ఉంటుంది. మనల్ని కరిచిన పాము విషం లేనిదైతే అది కరిచినా చావడం అంటూ ఉండదు. అప్పుడు నాటుమందులు, పాముల మంత్రాలు పనిచేస్తాయి. ఎందుకంటే విషం శరీరంలోకి ఎక్కలేదు కాబట్టి. కాని ఒక్కో సారి విషం గలిగిన త్రాచుపాము, కట్లపాము వంటివి కరిచినా సరే మనిషి మరణించడు. ఆ పాము మనిషి కరిచేదానికి ముందు ఏదైనా మరోజంతువును కరిచి ఉంటే విషం దానికి ఎక్కుతుంది. మళ్లీ పాములో విషం తయారవడానికి టైం పడుతుంది. ఈ లోగా ఆ విషం పాము కరిచినా దాని కోరల్లో విషం అయిపోయింది కనుక కరిచిన వానికి హాని కలుగదు. అంతే గాని అది మంత్రం మహిమో, నాటుమందు మహిమో కాదు. ✣

కొత్త పుస్తకాలు

విశేష సంచిక

చారిత్రకంగా ఎంతో ప్రాధాన్యత గల నాగర్ కర్నూలు ప్రాంతం వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లాలో మరింత వెనుకబడి "వెనుకబాటుతనంలోనూ వెనకబాటుతనానికి" నిదర్శనంగా నిలిచింది. నీటికొరతతోనూ, పనుల్లేకపోవడంతోనూ ఇక్కడి ప్రజలు వలసపోతున్నారు. రాజకీయపరంగా ఆ జిల్లాకు జరిగిన అన్యాయం పూరించలేనిది. అయినా వ్యక్తులకు, రాజకీయవర్గాలకు అతీతంగా ఒక నిర్దిష్టమైన ఉద్దేశంతో 'నందిని' నాగర్‌కర్నూలు విశేష సంచికను హెచ్. రమేష్‌బాబుగారెంతో వ్యయ ప్రయాసలకోర్చి వెలువరించారు.

నాగర్ కర్నూలు ప్రాంత వైతాళికుల్లో తోటపల్లి సుబ్రహ్మణ్య శర్మ ప్రథముడు. ఆయన చేసిన కృషిని శ్రీ రంగాచార్య రాసిన హాస్య వ్యాసం వివరిస్తుంది. కళాసేవలో, సాహిత్యంలో ప్రసిద్ధులైన కపిలవాయి లింగమూర్తి శేషభట్టర్ నరసింహాచార్యులు గురించి వ్యాసాలున్నాయి. తొలి ఎమ్మెల్యే బి. బ్రహ్మారెడ్డితో నిర్వహించిన ఇంటర్వ్యూ యాభై ఏళ్ళ నాటి రాజకీయాలను మనకళ్ల ముందుంచుతుంది. నాటి తెలంగాణా సాయుధపోరాటం నిర్వహించిన వారిని మాజీ ఎమ్మెల్యే ఎం. శ్రీనివాసరావు జీవనరేఖల్లో దర్శించొచ్చు. స్వాతంత్ర్యానంతరం కమ్యూనిస్టు ఉద్యమపాత్రను ఎం. లింగారెడ్డి, వనగంటి ఈశ్వర్‌లు వివరిస్తున్నారు. దళితోద్యమాల గురించి 'ప్రజాశక్తి' దిన పత్రిక సంపాదకులు ఎస్. వినయకుమార్ విస్తృతంగా చర్చించారు. వెనుకబడిన తరగతులకు చెందినవారు కూడా అగ్రకులాల వారి పక్షం వహించి, దళితుల అణిచివేత సాగించడానికి భూ సంబంధాలే దోహదపడుతున్నాయని ఆయన చక్కగా విశ్లేషించారు. సామాజికాభివృద్ధిలో క్రైస్తవుల భూమికను చేర్చారు. కులవృత్తులపై ఎం. సుబ్బయ్య సాధికారకమైన వ్యాసముంది. దళితుల సంక్షేమం కోసం కృషి చేసిన వారి గురించి సీనియర్ జర్నలిస్టు ఎం. లక్ష్మయ్య రాసిన వ్యాసముంది. ఇంకా ఎందరో మహానాయకుల గురించి అనేక అంశాలను వివరిస్తుంది విశేష సంచిక.



"నందిని"
నాగర్ కర్నూలు
విశేషసంచిక.
సంపా హెచ్ రమేష్‌బాబు,
చిన్నా పబ్లికేషన్స్, నాగర్ కర్నూల్. వెల రు. 60/-

- అశోక్

స్వీకారం

నిలువెత్తుతెలుగుసంతకం
కొణిజేటి రోశయ్య
రచన : తిరుమలగిరి సురేందర్
సుశీల్ కుమార్ మెమోరియల్ పబ్లికేషన్స్
9-3/7/ఎ1, రోడ్ నెం 8 ఇ,
ద్వారకాపురం, దిల్‌షుక్‌నగర్,
హైదరాబాద్-500 060
ఫోన్ : 24146088

ప్రజలమనిషి
డా॥ రాజశేఖర్ రెడ్డి
రచన : తిరుమలగిరి సురేందర్
సుశీల్ కుమార్ మెమోరియల్ పబ్లికేషన్స్
9-3/7/ఎ1, రోడ్ నెం 8 ఇ,
ద్వారకాపురం, దిల్‌షుక్‌నగర్,
హైదరాబాద్-500 060
ఫోన్ : 24146088



మంచి కాలక్షేప కథలు

విస్తృతంగా కథలు రాసే పొట్లూరి సుబ్రహ్మణ్యం, పత్రికలు క్రమం తప్పకుండా చదివే పాఠకులకు సుపరిచితులే. కాలక్షేపకథలను విరివిగా రాయడంలో ఆయనకాయనే సాటి. వీరి కలం నుండి వెలువడిన ఏడవ కథాసంపుటి "జూమ".

ప్రమోషన్ పొందాలంటే పై అధికారులు పెట్టే వింత పరీక్షలను ప్రశ్నించకుండా పనిచేసుకుపోవాలని, అలాంటి వారే సమర్థులని నిర్ణయించే విధానాన్ని వ్యంగ్యరీతిలో చిత్రీకరించిన "పులిపాలు" కథ చాలాబాగుంది. స్థూలకాయుడైన ఓ అమాయకుని పెళ్లిచూపుల ప్రహసనాన్ని చిత్రీకరించిన "బుల్లెబ్బాయి పెళ్లి" మంచి హాస్యకథ. కథలన్నీ చాలా వరకు హాస్యం ఉట్టిపడేలా చిత్రీకరించినవే. ఇవి కాకుండా ప్రేమించి పెళ్లి చేసుకున్న యువతీయువకుల కథలూ ఉన్నాయి. ఇందులో గంతకుతగ్గ బొంతను చూసుకున్న యువతీయువకుల ప్రేమ-పెళ్లి కథ "జూమ" హాస్యధోరణిలో నడిచింది. ముగ్గురు విద్యార్థులను "రంభ-ఊర్వశి-మేనక"గా ఏకకాలంలో ప్రేమించి, భంగపడిన 'మేథ్స్ లెక్చరర్' కథ కూడా ఉంది. మోసం చేయడానికి ప్రయత్నించి, తామే మోసపోయిన విధానాన్ని వివరించే కథలున్నాయి. సరదాగా సాగే వీటన్నింటినీ చదివి మనం హాయిగా నవ్వుకోవచ్చు.

"జూమ"
(కథా సంపుటి)
పొట్లూరు సుబ్రహ్మణ్యం.
స్రవంతి పబ్లికేషన్స్
నెల్లూరు. వెల : 75/-
పేజీలు 130. ప్రతులు
స్రవంతి - సాహిత్యనిధి
పబ్లికేషన్స్, నెల్లూరు.

- కె.పి. అశోక్‌కుమార్

అరటికాయ వడలు

కావలసిన వస్తువులు

అరటికాయలు	:	రెండు
శనగపిండి	:	పావు కిలో
బియ్యంపిండి	:	పావు కిలో
కరివేపాకు	:	రెండు రెబ్బలు
కొత్తిమీర	:	ఒక కట్ట
పచ్చిమిర్చి	:	ఆరు
అల్లం ముక్క	:	చిన్నది
ఉల్లిపాయ	:	పెద్దది ఒకటి
కారం	:	పావు స్పూన్
పసుపు	:	చిటికెడు
ఉప్పు	:	తగినంత
నూనె	:	వేయించడానికి

తయారుచేసే విధానం

ముందుగా అరటి కాయలను మెత్తగా ఉడికించాలి. వాటి తొక్కతీసి మెత్తగా చిదమాలి. అల్లం, పచ్చిమిర్చిని మెత్తగా నూరాలి. ఉల్లిపాయ, కరివేపాకు, కొత్తిమీరను సన్నగా ముక్కలు చేసుకోవాలి. వీటన్నింటిని శనగపిండి, బియ్యంపిండిలో వేసి కలపాలి. ఉప్పు, కారం, పసుపు కూడా వేసి బాగా కలపాలి. పిండి వడల పిండిలా ఉండాలి. బాండీలో నూనెపోసి కాగిన తరువాత ఈ పిండిని చిన్న చిన్న వడలుగా చేసి నూనెలో వేయాలి. ఎర్రగా వేగిన తరువాత తీసేయాలి.

రుచి

మిక్స్‌డ్ ఫ్రూట్ జామ్

కావలసిన వస్తువులు

అరటి పండ్లు	:	రెండు వందల గ్రాములు
ఆపిల్	:	రెండు వందల గ్రాములు
సపోటా	:	రెండు వందల గ్రాములు
బొప్పాయి	:	రెండు వందల గ్రాములు
జామ	:	రెండు వందల గ్రాములు
సిట్రిక్ యాసిడ్	:	ఐదు గ్రాములు
ఎసెన్స్	:	రెండు మి.లీ.
పంచదార	:	250 గ్రాములు



తయారుచేసే విధానం

పైన చెప్పిన పండ్లను మంచివి తీసుకొని శుభ్రంగా కడిగి తుడిచి ఆరబెట్టాలి. తొక్కలు గింజలు తీసేసి చిన్నచిన్న ముక్కలుగా కోయాలి. వీటిని కుక్కర్‌లో పెట్టి బాగా ఉడికించాలి. తరువాత చల్లారనిచ్చి గుజ్జుగా చేసి దానిలో పంచదార పోసి పొయ్యిమీద పెట్టి సన్న సెగమీద పెట్టి ఉడికించాలి. ఇది అడుగంటకుండా తిప్పుతూ ఉండాలి. బాగా మరిగేటప్పుడు సిట్రిక్ యాసిడ్ వేసి కలపాలి. బాగా చిక్కబడి గుజ్జులా తయారైన తరువాత ఎసెన్స్ వేసి దించి బాగా చల్లారనివ్వాలి. దానిని పొడి సీసాలో పెట్టి నిల్వ ఉంచుకోవాలి.

- పి. జ్యోతి

భయం

పుప్పాల కృష్ణమూర్తి



ఒక అడవిలో గుర్రం వుంది. అది బలంగా ఆరోగ్యంగా వుంది. అంతేకాదు. అది చాలా తెలివికలదికూడా. ఓనాడు పచ్చికమేస్తుంటే దాని దగ్గరకు నక్క వచ్చింది. అది మంచిది కాదు. ఊరికే అబద్ధాలు చెప్పి జంతువుల్ని భయపెడుతుంది. ఎప్పటిలాగే గుర్రం దగ్గరకెళ్లి 'నీకు ఆపద రాబోతోంది. పులి నిన్ను చంపి తినాలనుకుంటోంది. ఇప్పుడే దాని దగ్గరనుంచి వస్తున్నాను. జాలేస్తోంది నిన్ను చూస్తుంటే' అంది విచారంగా.

దాని బుద్ధి తెలిసిన గుర్రం 'నా గురించి నువ్వేం బాధపడనవసరం లేదు. కానీ, నీకు ఆపద రాబోతోందని తెలుసా? దాని నుంచి ఎలా బయటపడాలో ఆలోచించుకో' అంది నక్కతో.

అప్పుడు నక్క చాలా నిర్లక్ష్యంగా 'నాకు ఆపదా! అది అసాధ్యం. అయినా చెప్పు వింటాను' అంది.

'సింహం పిల్లలకు జబ్బు చేసిందట. ఎలుగుబంటి వైద్యుని అడగ్గా తోక చివర తెలుపున్న నక్క రక్తం రాస్తే నయమవుతుందని చెప్పిందట. నక్కల్ని విచారించగా, నీ తోక చివరనే తెల్లగా వున్నట్టు చెప్పాయట. నీకోసమే వెదుకుతున్నట్టు సింహం, చిరుతపులితో చెబుతుంటే ఇప్పుడే విన్నాను. ఇవిగో వాటి పాదముద్రలు. ఇటే వెళ్లాయి. అప్పుడు నేనా పొద చాటున గడ్డి మేస్తున్నాను' అంది గుర్రం విచారం నటిస్తూ.

నక్క గుండెల్లో రాయి పడింది. అది వెంటనే తన తోక చూసుకుంది. నిజంగానే చివరన తెల్లగా వుంది. వెంటనే ఇంటివైపు పరుగందుకుంది. తుప్పల చాటునుంచి, రాళ్ల వెనుకనుంచి ఏ జంతువు కంటబడ్డా ఇల్లు చేరి, గట్టిగా తలుపు గడియ వేసుకుని పడుకుంటోంది. అన్నపానీయాలు మానేసి, భయంతో మంచం దిగకుండా ముడుచుకుని పడుకుంటోంది. చిన్న అలికిడయినా, సింహం వస్తుందేమోనని వణుకుతూ గడపసాగింది.

మరునాడు కుందేలు కిటికీలోంచి దూకి, నక్కను పరామర్శించింది.

అప్పుడు నక్క 'నాకు భయమేస్తోంది. నన్ను సింహం చంపాలనుకుంటోందట. వెలుపటకు వెళ్లి ఇటువైపు ఏమైనా జంతువులు వస్తున్నాయేమో కాస్త చెప్తావా?' అంది. దానికప్పుడు కుందేలును పట్టుకుని చంపి తినే శక్తి కూడా లేదు.

'అమ్మో! నేను వెళ్లను. నన్ను గుంటనక్క చంపాల్లనుకుంటోందని చెప్పావుగా. కనిపిస్తే చంపేస్తుంది. వస్తా' అనీ కిటికీలోంచి అవతలకు దూకి వెళ్లిపోయింది కుందేలు. భయంతో నక్క బిగుసుకుపోయింది.

రెండు రోజుల పిదప తలుపు తట్టి గాడిద వచ్చింది పలుకరించడానికి.

'సింహం ఇటువైపేమన్నా వస్తుందేమో కాస్త చూసి చెప్పవా? భయమేస్తోంది' అంది భయంగా నక్క.

'వెలపలకు వెళితే తోడేలు నన్ను చంపుతుంది. నా మాంసం మీద కన్నేసిందని చెప్పావుగా గతంలో. వస్తాను' అని వచ్చినంత వేగంగా వెళ్లిపోయింది గాడిద.

గుండె చిక్కబట్టుకుని భయంతో వణుకుతూ 'సింహం ఎప్పుడు వస్తుందో, ప్రాణాలు ఎప్పుడు పోతాయో' అని క్షణాలు లెక్కబెట్టుకుంటూ కంటిమీద కునుకు లేకుండా గడపసాగింది నక్క.

ఇలా వారం గడిచాక ఎనిమిదో రోజు గుర్రం నక్క ఇంటికి వచ్చింది.

'ప్రాణాపాయ స్థితిలో వున్నా నాకెవ్వరూ సాయపడ్డంలేదు. దయచేసి నువ్వయినా సింహం ఇటువైపు వస్తుందేమో చూసి చెప్పవూ? అది కనిపిస్తే, పారిపోయన్నా ప్రాణాలు కాపాడుకుంటా' అంది నక్క కంట నీరు పెట్టుకుంటూ.

'నీకోసం సింహం రాదు. ఏవీ రాదు. వాటి పిల్లలకు జబ్బు కూడా లేదు. నేను నీతో కావాలనే అబద్ధం చెప్పాను. ఎందుకంటే నువ్వు అడవి జంతువులన్నిటినీ ఏదో రకంగా భయపెడుతున్నావుగదా. నీక్కూడా భయమంటే ఏంటో తెలియాలి. ఇప్పుడు తెలిసిందనుకుంటా. ఇక నుంచైనా అన్ని జంతువులతో మంచిగా మసలుకో' అని హితవు చెప్పింది గుర్రం.

'హమ్మయ్య, బతికాను! ఈవారం రోజులు శవమైపోయాననుకో. ఇక నాకు బుద్ధి వచ్చింది. ఇంకెవరితోనూ అబద్ధం చెప్పి భయపెట్టను' అని చెంపలేసుకుంది నక్క.